జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 29 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 264 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:17 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### 'నయా భారత్' ఎవరికీ తలవంచదు

- బెదిరింపులకు ఆధునిక భారత్ లొంగదు
- మన రక్షణ కవచం సుదర్శన చక్రం
- ఉడిపి పర్యటనలో ప్రధాని మోడీ

బెంగళూరు,నవంబర్28(ప్రజాజ్యోతి): ఆధునిక భారత్ ఎలాంటి బెదిరింపులకు

మిగతా1 2లో..

### అయ్యప్ప భక్తులకు శుభవార్త

ఇరుముడితో ప్రయాణానికి ఎయిర్‌పోర్ట్ అథారిటీ అనుమతి

న్యూఢిల్లీ,నవంబర్28(ప్రజాజ్యోతి): అయ్యప్ప స్వామి భక్తులకు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా శుభవార్త తెలిపింది. శబరిమలకు వెళ్లే మాలధారులు విమానాల్లో 'ఇరుముడి' తో ప్రయాణించొచ్చని తాజాగా

మిగతా 2లో..

## పంచాయితీ ఎన్నికలకు

# లైన్ క్లియర్

## జీవో 46పై స్టే ఇచ్చేందుకు నిరాకరణ..

## ఈ దశలో స్టే విధించలేమని స్పష్టీకరణ

## ఎన్నికలు రద్దు కోరుకుంటున్నారా..?

## పిటిషనర్‌ను ప్రశ్నించిన ధర్మాసనం



సర్పంచ్ ఎన్నికల్లో నోటా గుర్తు 2లో

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ఈ నెల 22న ప్రభుత్వం జీవో నెం.46ను విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల రిజర్వేషన్లు మొత్తం కలిపి 50 శాతం దాటకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకిస్తూ కొందరు వ్యక్తులు హైకోర్టులో ఫిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ దశలో రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.46పై స్టే విధించలేమని స్పష్టం చేశారు.

2లో



## తెలంగాణ ఉద్యమ ఊపిరి..

# దీక్షా దివస్

'దీక్షా దివస్' కు నేటికీ 16 ఏళ్లు..

- ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మలుపు తిప్పిన దీక్ష
- 29 నవంబర్ 2009 న ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్న కేసీఆర్
- తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో ముందుకు
- 11 రోజులపాటు ఉద్యమం తీవ్ర రూపం
- ప్రస్తుతం రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల పోరు
- దీక్షా దివస్, విజయోత్సవ సభలతో వేడెక్కుతున్న రాష్ట్ర రాజకీయం

ఆరోజు దీక్షకు పూనుకున్న కేసీఆర్ కరీంనగర్ లోని ఉత్తర తెలంగాణ భవన్ నుండి సిద్దిపేటలోని రంగధాంపల్లిలో ఏర్పాటుచేసిన దీక్ష స్థలం వద్దకి బయల్దేరారు. అయితే మధ్య మార్గం లోనే కేసీఆర్ వాహనంను.. కరీంనగర్, మానేరు బ్రిడ్జ్ సమీపంలోని అలుగునూరు చౌరస్తాలో పోలీసు బలగాలు, రిజర్వ్ పోలీస్ బెటాలియన్లు చుట్టుముట్టారు. బలవంతంగా అతనిని అడ్డుకొని వాహనం నుంచి కిందికి దింపారు. అయితే ఎలాంటి అడ్డంకులకు ఆందోళన చెందకుండా రోడ్డుమీదే కెసిఆర్ ధర్నా చేస్తుండడంతో అతనిని ఖమ్మం జైలుకు తరలించారు. దీంతో జైలులోనే కెసిఆర్ తన దీక్షను ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో మగ్గుతు.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై జరుగుతున్న ఉద్యమానికి ఊపిరిగా నిలిచింది దీక్షా దివస్. స్వరాష్ట్ర ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు జరుగుతున్న.. అవేమి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై ఇంతటి ప్రభావితాన్ని చూపలేక పోయాయి. తొలిదశ ఉద్యమంలో ఎంతోమంది సమిదులై.. మలిదశ పోరాటంలో వందల మంది ప్రాణ త్యాగాలు చేసినవన్ని కలగలిపి 'దీక్షా దివస్' పేరిట తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసాయి. అప్పటికే మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించి ఉవ్వెత్తున కొనసాగుతు రాష్ట్రమంతా ఏకమవుతుంది. అదేసమ యంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై బిగ్ఆమరణ నిరాహార దీక్ష..

ఆరోజు దీక్షకు పూనుకున్న కేసీఆర్ కరీంనగర్ లోని ఉత్తర తెలంగాణ భవన్ నుండి సిద్దిపేటలోని రంగధాంపల్లిలో ఏర్పాటుచేసిన దీక్ష స్థలం వద్దకి బయల్దేరారు. అయితే మధ్య మార్గం లోనే కేసీఆర్ వాహనంను.. కరీంనగర్, మానేరు బ్రిడ్జ్ సమీపంలోని అలుగునూరు చౌరస్తాలో పోలీసు బలగాలు, రిజర్వ్ పోలీస్ బెటాలియన్లు చుట్టుముట్టారు. బలవంతంగా అతనిని అడ్డుకొని వాహనం నుంచి కిందికి దింపారు. అయితే ఎలాంటి అడ్డంకులకు ఆందోళన చెందకుండా రోడ్డుమీదే కెసిఆర్ ధర్నా చేస్తుండడంతో అతనిని ఖమ్మం జైలుకు తరలించారు. దీంతో జైలులోనే కెసిఆర్ తన దీక్షను ప్రారంభించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 28, (ప్రజాజ్యోతి):

## పంచాయితీ ఎన్నికలపై సీఎం ఫోకస్

- 1నుంచి రేవంత్ జిల్లాల పర్యటన
- ఒక్కో రోజు ఒక్కో జిల్లాలో పర్యటన



హైదరాబాద్,నవంబర్28(ప్రజాజ్యోతి): పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సిఎం మరోమారు జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థలను గెలిపించేందుకు ప్రచారం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. ఆరు రోజులు ఆరు జిల్లాల్లో

మిగతా 12లో..

## కో.. అంటే కోకాపేట..

- కో.. అంటే కోట్లల్లో ఎకరం..
- తాజాగా ఎకరం 151 కోట్లకు అమ్మకం
- నియోపోలీస్ ప్లాట్ల వేలంలో రికార్డుస్థాయి ధరలు

హైదరాబాద్,నవంబర్28(ప్రజాజ్యోతి): భూమిలో బంగారం పండుతుందని అంటుంటారు. కానీ భూములు బంగారమయ్యాయని ఇప్పుడు నిరూపితం అయ్యింది. హైదరాబాద్ లో భూముల

మిగతా 12లో..



## పలుచబడ్డ దండకారణ్యం!!

- ఇప్పటికే టాప్ లీడర్ల లొంగుబాటు
- మరికొందరు ఎన్‌కౌంటర్‌కు బలి
- చెట్టుకొకరు పుట్టకొకరుగా మావోలు
- సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం
- జనవరి 1న ఆయుధాలు వదిలి వస్తాం
- ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ



రాయపూర్,నవంబర్28(ప్రజాజ్యోతి): మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర- మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు.

మిగతా 2లో..

### తెలంగాణ ఈగిల్ భారీ ఆపరేషన్

- డ్రగ్స్ ముఠాలో 2వేలమంది పెడ్లర్లు
- 50మంది నైజీరియన్ల అరెస్ట్‌తో కదులుతున్న డొంక

హైదరాబాద్,నవంబర్28 (ప్రజాజ్యోతి): డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ఈగల్ టీమ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ

మిగతా 12లో..

### కేసీఆర్ దీక్ష చేసినప్పుడు మీరంతా ఏమయ్యారు

విమర్శకులకు మాజీమంత్రి తలసాని విసుర్లు

హైదరాబాద్,నవంబర్28(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మీద అవాకులు చవాకులు పేలినంత మాత్రాన ఆయన చరిత్ర మారదని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. 2009 నవంబర్ 29వ తేదీన నాటి టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక

మిగతా 12లో..

## కామారెడ్డిలో కవిత రైల్వే రోకో

- బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు డిమాండ్
- అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు
- కాళేశ్వరంతో నిజామాబాద్‌కు ఒరిగిందేమీ లేదు
- నిజాం సాగర్ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి
- జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేయాలి
- కామారెడ్డిలో జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్




కామారెడ్డి,నవంబర్28(ప్రజాజ్యోతి): కామారెడ్డిలో తెలంగాణ జాగృతి కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో నిరసన చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్‌రోకో నిర్వహించారు. కవిత పట్టాలపై బైఠాయించి ఆందోళన చేశారు. కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగి ఆమె చేతికి స్వల్ప గాయమైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శుక్రవారం కామారెడ్డిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రైలు రోకో నిర్వహించారు. ఆమెతో పాటు తెలంగాణ జాగృతి నాయకులు రైలు పట్టాలపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కవితను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం

మిగతా 12లో..

## కేసీఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

- ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు
- సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల త్యాగాలు మరువలేనివి
- బీసీ రిజర్వేషన్ల అంశం ముగియలేదు
- మీడియాతో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



హైదరాబాద్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది

మిగతా 12లో..

# సంపాదకీయం

## పత్తి రైతులపై నిబంధనల కత్తి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు చిత్తవుతున్నారు. రైతులు ఆనందంగా తమ పంటలను అమ్ముకున్నా మన్న భరోసాలో లేరు. ధాన్యం ఏదైనా దైన్యంగానే గడుపుతున్నారు. ముఖ్యంగా తెల్లబంగారం పండిస్తున్న రైతులు తెల్లమొహం వేయాల్సి వస్తోంది. పత్తి కొనుగోలులో రైతులకు సిసిఐ నిబంధనలు తీవ్ర ప్రతిబంధకం గా మారాయి.అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నాకు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. దీని ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నాయి. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం రైతుల నడ్డి విరుస్తోంది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పంటలను తగులబెడుతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పత్తి విక్రయానికి అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇ-క్రాప్‌లో నమోదు నమోదై ఉండాలి. దీంతోపాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీప కొనుగోలు కేంద్రంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకొని వెళ్లాలి. ఎనిమిది శాతం నుంచి 12 శాతం తేమ ఉంటే మూడు కేజీలు తరుగు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. 12 శాతం మించి తేమ ఉంటే కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనాలన్న నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎకరాకు గరిష్టంగా 12 నుంచి 15 క్వింటాళు దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉన్నా కనీస మద్దతు ధర రూ.8,110 ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అంతే కంటే ఎక్కువగా తేమ శాతం ఉంటే కొనుగోలు చేయడం లేదు. ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు తెగేసి చెప్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ప్రస్తుతం మంచు కురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని చెప్తున్నారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలనే నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇలా రైతన్నలను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలతో మభ్య పెట్టడం తప్ప క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదు.. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనేవారు కరువు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులుచిత్తవుతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, అటు కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి కారణంగా పత్తి రైతు పరిస్థితి అగమ్మగోచరంగా తయారయ్యింది. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. గతేడాది మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మాత్రం ఎలా చెల్లిస్తాడని రైతులు వాపోతున్నారు. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల పక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించ కుండా కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు.ఈ క్రమంలో దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం కారణంగా పత్తి పండింఏ రైతులకు శరాఘాతంగా మారింది. దీనిపై కేంద్రం వెంటనే స్పందించి, దేవీయంగా పత్తి రైతులను ప్రోత్సహించాల్సి ఉంది.

## మెట్రో ప్రయాణికులకు శుభవార్త

హైదరాబాద్,నవంబర్28(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. ప్రయాణంలో భాగంగా మోసుకెళ్లాల్సిన అవసరం లేదు అనుకునే సమాన్లను మెట్రో స్టేషన్లలోనే స్టోర్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది . అన్ని మెట్రో స్టేషన్లలో స్మార్ట్ లాకర్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా ముందుగా ఏడు స్టేషన్లలో స్మార్ట్ లాకర్లను శుక్రవారం ప్రారంభించింది. హైదరాబాద్ నగరంలోని ఏడు మెట్రో స్టేషన్లలో ఆన్-డిమాండ్ స్మార్ట్ స్టోరేజ్ లాకర్ల సౌకర్యంను ప్రారంభించింది. హైదరాబాద్ మెట్రో స్టేషన్లలో ప్రయాణికులకు సౌకర్యం పెంచటంతో పాటుగా యుటిలిటీ ఆధారిత సేవలను విస్తరించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా అభివర్ణిస్తున్నారు. హెల్మెట్లు, సామాను, షాపింగ్ బ్యాగులు, బ్యాక్‌ప్యాక్‌లు సహా ఇతర వ్యక్తిగత వస్తువులను సురక్షితంగా భద్రపరచడం దీని ఉద్దేశం. దీంతో ప్రయాణికులు ఎలాంటి ప్రయాస లేకుండా ప్రశాంతంగా ప్రయాణించే అవకాశం కలుగుతుంది. స్మార్ట్ లాకర్స్ ప్రారంభ కార్యక్రమం ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో జరిగింది.

### పంచాయితీ ఎన్నికలకు

# లైన్ క్లియర్

హైదరాబాద్,నవంబర్28(ప్రజాజ్యోతి): పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా..? అని పిటీషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో-46పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్‌ఎంసీ ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు. అయితే, ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని మరోసారి స్పష్టం చేసింది. తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి, తామే స్టే ఎలా ఇస్తాం. అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది కోరారు. అందుకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. సబ్ కేటగిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆరు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం హుకుం జారీ చేసింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల పక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

# పలుచబడ్డ దండకారణ్యం!!

మొదటిపేజీ తరువాయి..

ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే. కాగా మావోయిస్ట్ పార్టీ కీలక నాయకుల ఆచూకీ దొరకట్లేదు. దండకారణ్యంలో ఉంటూ మూడు దశాబ్దాలకు హక్కుల సంఘాల నేతలు చెప్తున్నారు. వాళ్లకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమం చివరి దశకు చేరుకోవడంతో మావోయిస్టు నేతల కుటుంబ సభ్యుల్లోనూ ఆందోళన నెలకొంది. వాళ్లంతా ఎక్కడున్నారో స్పష్టం చేయాలని పోలీసులను వేడుకుంటున్నారు. మావోయిస్టు ఉద్యమంలో తెలంగాణకు చెందిన నేతలే ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి 2018 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి పార్టీ జనరల్ సెక్రటరీగా పని చేశారు. ఇప్పుడిదే జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ పని చేస్తున్నారు. మధ్యలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్ ఏడేండ్ల పాటు జనరల్ సెక్రటరీగా పని చేశారు. నంబాల కేశవరావు వరంగల్ నిట్‌లో ఇంజనీరింగ్ చేశారు. ఇక్కడి మూలాలతోనే మావోయిస్ట్ ఉద్యమంలోకి వెళ్లి క్రియాశీలక పాత్ర పోషించారు. మొన్నటి దాకా మావోయిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ మెంబర్లు 13 మంది ఉంటే, వారిలో 8 మంది తెలంగాణ వాళ్లే. వీరిలో గతంలో ఇద్దరు లొంగిపోగా, ఇటీవల జరిగిన పరిణామాలతో మల్లోజుల



పైగా అలుపెరగని పోరాటం చేసిన లీడర్లంతా ఎక్కడున్నారో అంతుచిక్కడం లేదు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర బలగాలు మావోయిస్టులపై ప్రత్యక్ష యుద్ధానికి దిగాయి. దీంతో మావోలు చెట్టుకొకరు...పుట్టకొకరుగా చెల్లాచెదురు అయ్యారు. పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు, హిడ్మా సహా పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్లలో చనిపోగా.. మల్లోజుల వేణుగోపాల్, ఆశన్న, చంద్రన్న లాంటి కీలక నేతలు లొంగిపోయారు. మిగిలిన వాళ్లలో ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, సెంట్రల్ కమిటీ మెంబర్ కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ జాడ తెలియడం లేదు. వీళ్లు నలుగురు పోలీసులు అదుపులో ఉన్నారని కొందరు, దండకారణ్యంలోనే ఉన్నారని మరికొందరు భావిస్తున్నారు. దండకారణ్యం మొత్తం కేంద్ర బలగాల గుప్పిట్లోకి చేరింది. దీంతో వాళ్లు మైదానాల బాట పట్టారని, ఈ టైంలో పోలీసులకు దొరికిపోయి ఉంటారని పౌర వేణుగోపాల్, ఆశన్న వంటి లీడర్లు ఆయుధాలతో సహా పోలీసులకు సరెండర్ అయ్యారు. ఇక మిగిలిన నలుగురు ఇంకా మావోయిస్ట్ ఉద్యమంలోనే కొనసాగుతున్నారు. వాళ్లంతా కూడా మూడు దశాబ్దాలుగా పోరుబాటలోనే ఉన్నారు. దేశంలో ఎక్కడ ఎన్‌కౌంటర్ జరిగినా రాష్ట్రంలో అలజడి రేగుతోంది. ఫలానా మావోయిస్ట్ లీడర్ చనిపోయినట్టుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతో వాళ్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. లోకల్ పోలీసులు సమాచారం సేకరించి వాళ్లకు అధికారికంగా తెలియజేయడానికి చాలా టైం పడుతోంది. ఎన్‌కౌంటర్‌లో తిప్పిరి తిరుపతి, బడే చొక్కారావు, ఆజాద్ చనిపోయినట్టు ముందుగా ప్రచారం జరిగింది. కానీ చనిపోయినోళ్లలో అగ్రనేతలు లేరని ఆంధ్రా పోలీసులు అధికారికంగా ప్రకటించడంతో వాళ్ల కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# ‘నయా భారత్’ ఎవరికీ తలవంచదు

మొదటిపేజీ తరువాయి..

తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శుక్రవారం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొని గీతా పారాయణం చేశారు. అనంతరం భక్తులు, గాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. గతంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయకుండా చూస్తుండిపోయాయి. కానీ, నయా భారత్ అలా కాదు. ఎవరి ముందు తలవంచదు. దేశ రక్షణ విషయంలో ఎన్నటికీ వెనుకడుగు వేయదు. ఆపరేషన్ సిందూర్‌లో మన సంకల్పాన్ని ప్రపంచం చూసింది. మన మిషన్ సుదర్శన చక్ర.. శత్రువులను నాశనం చేస్తుందని మోదీ వెల్లడించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సుదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రధాని తెలిపిన సంగతి తెలిసిందే. రాబోయే పదేళ్లలో దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా పూర్తిస్థాయి సురక్షా కవచం ఏర్పాటు చేయడమే ఈ మిషన్ ఉద్దేశం. గీతలో శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవి. మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. ’సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్’, ’సర్వజన్ హితయ’ అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం అన్నారు.. శాంతి, సత్యాన్ని సాధించడం కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత మనకు బోధిస్తుందని మోదీ తెలిపారు.అంతకుముందు ఉడుపిలో మోదీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం కృష్ణ ఆలయానికి చేరుకున్న ప్రధానికి పుతిగే మఠాధిపతి సుగుణెళింద్ర తీర్థుల ఆధ్వర్యంలో అష్ట మఠాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనకన కిండి నుంచి శ్రీకృష్ణుడి మూలవిరాట్‌ను మోదీ దర్శించుకున్నారు. అనంతరం లక్ష కంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని పాల్గొన్నారు. గీతలోని 10 శ్లోకాలను ఆయన అలవోకగా పఠించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. మోదీ అర్జునుడంటూ కొనియాడారు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ.. ’భారత భాగ్య విధాత’ అనే బిరుదును ప్రదానం చేశారు.

## అయ్యప్ప భక్తులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించింది. విమానంలో కొబ్బరికాయలను స్వాములు తమ వెంట తీసుకెళ్లొచ్చని చెప్పింది.అయ్యప్ప స్వాముల నుంచి వచ్చిన వినతుల మేరకు, వారి సౌకర్యార్థం నిబంధనలను సడలించామని ఏఏఐ పేర్కొంది. ఈ నిబంధన అక్టోబర్ 28 శుక్రవారం నుంచి అమల్లోకి వస్తుందని ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ఈ నిబంధనల సడలింపు అనేది వచ్చే ఏడాది జనవరి 20 వరకు అమలులో ఉంటుందని తెలిపింది. అయ్యప్ప స్వాముల ప్రయాణం సాఫీగా, సేఫ్‌గా జరగడానికి కొబ్బరికాయలను క్యాబిన్?లోకి తీసుకెళ్లే ముందు ఎక్స్ రే, ఎక్స్‌ప÷-లోజివ్ ట్రేస్ డిటెక్షన్ (ఈటీడీ), భౌతిక తనిఖీలు ఉంటాయని పేర్కొంది.

## సర్పంచ్ ఎన్నికల్లో నోటా గుర్తు

- కలెక్టర్లను ఆదేశించిన ఎనికల సంఘం
- సర్పంచ్, వార్డు సభ్యుల గుర్తుల విడుదల
- మొదలైన పంచాయతీ ఎన్నికల ప్రక్రియ
- రాష్ట్రంలో జోరుగా నామినేషన్ల పర్వం
- పలు చోట్ల ఏకగ్రీవాలు, బహిరంగ వేలం
- 20లక్షలకు జోగుగూడెం సర్పంచ్ వేలం

హైదరాబాద్,నవంబర్28(ప్రజాజ్యోతి): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ ను ప్రకటించింది. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల గుర్తులను విడుదల చేసింది. బ్యాలెట్ చివరి గుర్తు నోటా ఉండాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే మొదటి విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి విడత జరిగే గ్రామ పంచాయతీల్లో వార్డు, సర్పంచ్ ఎన్నికల కోసం నోటిఫికేషన్ జారీ అయింది. అభ్యర్థుల నుంచి నామినేషన్‌లను స్వీకరిస్తున్నారు. గ్రామాల్లో ప్రధాన పార్టీలు తమ పార్టీల తరఫున అభ్యర్థులను నిలబెడుతున్నాయి. పెద్ద ఎత్తున స్వతంత్రులు బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీల గుర్తుల మీద జరగవు. కాబట్టి ఎన్నికల సంఘం కొన్ని గుర్తులను (ఫ్రీ సింబల్స్) విడుదల చేస్తుంది. ఆయా పార్టీలు తమ తమ అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ అది అనధికారికమే. ఏ పార్టీ గుర్తు ఉండదు. ఆయా పార్టీలు తమ తమ అభ్యర్థులను ఎంచుకుని తమ ‘పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి’గా ప్రచారం చేసుకుంటారు. ఎన్నికల సంఘం సర్పంచ్ ఎన్నికలకు 30, వార్డు సభ్యుల కోసం 20 గుర్తులను కేటాయించింది. రాష్ట్రంలో గుర్తింపు లేని, రిజిస్టర్ అయిన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల సంఘం విడుదల చేసే ఫ్రీ సింబల్స్‌ను ఎంచుకోవచ్చు. సర్పంచ్ పదవి దక్కించుకోవడం కోసం పలువురు లీడర్లు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పలు చోట్ల ఆ పదవిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటుండగా మరికొన్ని చోట్ల బహిరంగ వేలం వేస్తున్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం జోగుగూడెం పంచాయతీ సర్పంచి పదవికి గ్రామస్థులు బహిరంగ వేలం వేశారు. బహిరంగ వేలంలో ఏడుగురు అభ్యర్థులు పోటీపడగా వారిలో అత్యధికంగా ఒకరు రూ.20 లక్షలకు సర్పంచి పదవికి పాట పాడారు. గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి వేలంలో వచ్చిన రూ.20 లక్షల నగదును ఖర్చు చేయనున్నట్టు గ్రామస్థులు చెబుతున్నారు. పూర్తిగా గిరిజన (%ూ%) గ్రామమైన జోగుగూడెంలో 1350 జనాభా ఉండగా 800 మంది వరకు ఓటర్లు ఉన్నారు. రెండో దశలో అంటే డిసెంబర్ 14వ తేదీన ఈ గ్రామంలో పోలింగ్ జగరనుంది. ఈ నెల 30 నుంచి నామినేషన్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుంది. సర్పంచి పదవికి వేలం పాట ప్రక్రియ అనంతరం గ్రామస్థులు ఉత్సాహంతో సంబరాలు చేసుకున్నారు. కాగా తొలి విడతలో 4,236 సర్పంచి, 37,440 వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. గురువారం నుంచి మొత్తం ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి (కోడ్) అమలులో ఉంటుంది. ఈ కోడ్ అమలును పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం గురువారం స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా, ప్రభుత్వ శాఖల కార్యదర్శి, జీఏడీ కార్యదర్శి, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు.రాష్ట్రంలో మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 27న (గురువారం) నామినేషన్ల పర్వం మొదలైంది. తొలి రోజు 5,063 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో సర్పంచి పదవులకు 3,242, వార్డు పదవులకు 1,821 నామినేషన్లు ఉన్నాయి. ఎన్నికల వ్యయ పరిశీలన కోసం అభ్యర్థులకు కొత్త బ్యాంకు అకౌంట్ ఉండాలి. దీనితో అభ్యర్థులంతా బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు. అకౌంట్ తెరవడానికి బ్యాంకు అధికారులు పాన్ కార్డును అడుగుతున్నారు. చాలా మందికి పాన్ కార్డు లేకపోవడంతో ఖాతాలు తెరవలేకపోయారు. పోస్టాఫీసులోనూ ఖాతాలు తెరిచేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించినా, చాలా గ్రామాల్లో అవి లేవు. మరోవైపు నామినేషన్లకు ఈ నెల 29 వరకే గడువుంది.

నామినేషన్లకు కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉండగా, కొత్తగా వాటిని పొందే అవకాశం లేదని ఎన్నికల సంఘం గుర్తించింది. దీంతో అభ్యర్థులు తమ కులంపై స్వీయ ధ్రువీకరణ సమర్పించేందుకు అనుమతించింది. పౌరులు తమ ఓటర్ స్లిప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి టీ-పోల్ అనే మొబైల్ అప్లికేషన్‌ను రూపొందించింది. దానిని ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉంచినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని, అలాగే అందులో ఫిర్యాదులను కూడా అప్‌లోడ్ చేసి, వాటి పరిష్కార ప్రగతిని ట్రాక్ చేయవచ్చని వెల్లడించింది.పంచాయతీ ఎన్నికలపై న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలవుతున్న నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ డైరెక్టరేట్‌లో న్యాయ విభాగం ఏర్పాటైంది. ఇందులో ముగ్గురు సూపరింటెండెంట్ స్థాయి అధికారులను నియమిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంచాలకురాలు సృజన గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ‘ఈ ఎన్నికలో సర్పంచుల, వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియకు పిటిషన్లతో ఎలాంటి ఆటంకం కలగకుండా వెను వెంటనే చర్యలు తీసుకునేలా ఈ విభాగం పని చేస్తుంది. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, డీపీవోలు తమ అధికార పరిధిలోని ఎన్నికల కేసులకు సంబంధించిన వివరాలను, సూచనలను 24 గంటల్లోపు అదనపు అడ్వొకేట్ జనరల్‌కు, ప్రభుత్వ న్యాయవాదికి నివేదించాలి. ఈ కేసులను పర్యవేక్షించడానికి జిల్లాల్లో ప్రత్యేక అధికారిని నియమించాలి’ అని కలెక్టర్లకు ఆమె తెలిపారు.

# సుప్రసిద్ధ సామాజిక వేత్త మహాత్మా జ్యోతిభా పూలే

మహాత్మా జోతిరావు పూలే 135వ వర్ధంతి







**వాంకిడి,నవంబర్ 28(ప్రజాజ్యోతి) :** మహాత్మా జ్యోతిభా పూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు గోవిందరావు పూలే సుప్రసిద్ధ భారతీయ సామాజిక వేత్త , ఆలోచనాపరులు, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త మరియు రచయితని పలువురు బహుజన నాయకులు కొనియాడారు. శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోనీ జ్యోతి భా పూలే చౌక్,జేత్వాన్ బుద్ధ విహార్ లో విడి విడిగా నిర్వహించిన 135వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. పూలే అంటరానితనం నిర్మూలన కోసం పనిచేశారని, మహిళలు మరియు అణగారిన కులాల ప్రజలలో విద్యావ్యాప్తికి తన కృషిని కొనసాగించారని వారు పేర్కొన్నారు.పూ తన భార్య సావిత్రిభాయి పూలేతో కలిసి 1848లో పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించాడు. పూలే, అతని అనుచరులు, అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్నులే నారాయణ, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,మాలి సంఘం జిల్లా అధ్యక్షులు సెండే వాసు, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు గుర్నులే మెంగాజి,మండల అధ్యక్షులు అదే బాబు రావు, మండల భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు దుర్గం దుర్గాజి, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, నాయకులు ప్రశాంత్,రోషన్, రాజేశ్వర్,అరుణ్,నాగ్ సేన్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



**జన్నారం, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని శుక్రవారం మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ కులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య, జిల్లా నాయకులు కాసెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీలంతా ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, రాగుల శంకర్, కడార్ల నర్సయ్య, ఆడెపు లక్ష్మీనారాయణ, సులువ జనార్ధన్, పురుషోత్తం, దాసరి రాజన్న, గుడ్ల రాజన్న, మైనార్టీ నాయకులు ఫజల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 46ను రద్దు చేయాలి

- మంచిర్యాల జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి
- తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి



**మంచిర్యాల, 28, నవంబర్ (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 46 రద్దు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేస్తూ నాయకులు మాట్లాడారు . కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు జీవో జారీ చేసి తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు . గతంలో 22 శాతం రిజర్వేషన్లు ఉంటే ఈ జీవో తో 17 శాతానికి పరిమితం అయింది అంటే ఇది బీసీల పట్ల తీవ్ర అన్యాయం చేయడమే అవుతుందని, 42 శాతం రిజర్వేషన్లు తోనే ఎన్నికలకు వెళ్తాం అని చెప్పిన బీసీ సమాజానికి మోసం చేయడం బాధాకరమన్నారు . అఖిలపక్షంగా ప్రధానీ మోడి దగ్గర ఒత్తిడి తీసుకురావాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ఉసే ఎత్తకపోవడం అంటే ఇది బీసీలను కనీసం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిలు గా బీసీలకు అవకాశాలు కల్పించడం ఇష్టం లేదని భావిస్తున్నామన్నారు .అలాగే మంచిర్యాల జిల్లాలో మొత్తం సర్పంచ్ స్థానాలు 306 ఉంటే బీసీలకు జనాభా ప్రాతిపదికన కేటాయించాల్సిన స్థానాలు 155 ఇప్పుడు కేటాయించిన స్థానాలు 23 జిల్లాలో బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు అవుతుందని, కేవలం 7 శాతం మాత్రమే అని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 46 ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, శాఖపూడి భీమ్సేన్, కీర్తి బిక్షపతి, అంకం సతీష్, వేముల అశోక్, రామగిరి రాజన్న చారి,పంపరి వేణుగోపాల్, వెంకటేష్, వేముల కిరణ్, చెలిమెల అంజయ్య, రాజేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పొనకల్ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్ఐ



**జన్నారం, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** మొదటి విడత స్థానిక ఎన్నికలలో భాగంగా ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల్లో ఒకటైన మండల కేంద్రంలోని పొనకల్ నామినేషన్ కేంద్రాన్ని శుక్రవారం రోజున స్థానిక ఎస్సై గొల్లపెల్లి అనూష పరిశీలించారు. నామినేషన్లు వేసే అభ్యర్థులు రిటర్నింగ్ అధికారి వద్ద క్యూ పద్ధతి పాటించాలని సూచించారు. ఇతరులు ఇట్టి పరిస్థితుల్లో నామినేషన్ కేంద్రంలోకి రావద్దని అన్నారు.గుంపులు గుంపులుగా ఉండకూడదని, నినాదాలు, ధర్నాలు చేయకూడదని అన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని అన్నారు.

# గ్రామానికి దూరంగా వైన్ షాపు ఏర్పాటు చేయాలి....

ఐద్వా డివైఎఫ్ఐ కేవిపి యస్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకి వినతి పత్రం





**వాంకిడి నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** కొమరం భీం జిల్లా కాగజ్నగర్ మండలంలోని ఇస్ గాం. నజ్రుల్ నగర్ పరిధిలోని ఏర్పాటు చేస్తున్న వైన్ షాప్ ని గ్రామానికి 500 మీటర్లు దూరంలో ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామ మహిళలతో కలిసి కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా డివైఎఫ్ఐ కెవిపిఎస్ ప్రజా సంఘాల నాయకులుదుర్గం అనిత కార్తీక్ దినకర్ మాట్లాడుతూ. నజురులు నగర్ గ్రామపంచాయతీకి కేటాయించిన వైన్ షాపు గతంలో పెంచికలపేట మెయిన్ రోడ్డుకు పంచశీల నగర్‌లో ఏర్పాటు చేశారు ఈ సంవత్సరం ఆ షాపును ఇంకా 500 మీటర్లు ముందుకు జరిపి ఇండ్ల మధ్యలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వైన్ షాపును ఏర్పాటు చేస్తున్నారు ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేయడం వల్ల మందుబాబుల వలన మహిళలకు మరియు విద్యార్థులకు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఏర్పాటు చేస్తున్నారు మహిళలకు సాయంత్రం పూట జన సాంద్రత ఎక్కువ ఉండే ప్రాంతం కాబట్టి మందు బాబుల వలన మహిళలకు. విద్యార్థులకు అసభ్యంగా ప్రవర్తించే అవకాశం ఉంది కావున ఇ వైన్ షాప్ నజురుల్ నగర్ గ్రామపంచాయతీకి 500 మీటర్లు దూరంగా నామ నగర్ వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసి మహిళలకు విద్యార్థినులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు దీనిపై కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి వైన్ షాపును గ్రామానికి 500 మీటర్లు ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని జిల్లా ఎక్సైజ్ అధికారి తో మాట్లాడి వైన్ షాపును 500 మీటర్లు దూరం ఉండే విధంగా మరియు మహిళలకు విద్యార్థినులకు ఇబ్బంది కలగకుండా చూస్తామని అన్నారు అలాగే బాల్య వివాహాలను అరికట్టేందుకు నజ్రుల్ నగర్. ఇస్ గాంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్. ఐధ్వ సంగం జిల్లా సాయ కార్యదర్శి నంది పద్మ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజ ఆనంద్ ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మమతా రానా ఇస్గాం ఐద్వా మండల కార్యదర్శి సుచిత్ర ఉత్తర మండల్ లలిత సర్కార్ రింకు మండల్ పుష్ప మిత్ర గౌరీ పాల్ కణన్ సర్కార్ గ్రామ ప్రజలు ఆశితోష్ మండల్ రంజిత్ సర్కార్ జగదీష్ బారాయ్ డివైఎఫ్ఐ మండల నాయకులూ ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏట మధుకర్ ఆత్మహత్య కేసులో నిందితులను తక్షణం అరెస్టు చేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్



**మంచిర్యాల, 28, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్య కేసులో నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిమాండ్ చేశారు. పోలీస్ యంత్రాంగం గతంలో అరెస్టు చేయడంలో జాప్యం చేయడం కారణంగా నిందితులు అరెస్టు కాకుండా హైకోర్టు నుండి స్టే తెచ్చుకున్నారని, ఆ “ స్టే” పై భాజపా న్యాయవాదులు హైకోర్టులో బలంగా వాదనలు వినిపించడంతో హైకోర్టు నేడు స్టే వెకేట్ చేసిందన్నారు . దీనితో ఏట మధుకర్ మరణానికి కారణం అయినా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడానికి మార్గం సుగమం అయిందని, కనీసం ఇప్పుడైనా పోలీసులు వారిని అరెస్టు చేసి చిత్తశుద్ధిని నచాటుకోవాలన్నారు. గతంలో నిందితులను శిక్షిస్తామని హామీ ఇచ్చిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అదే నిందితులతో అధికారిక కార్యక్రమాలు చేపడుతున్నారని, చాప పిల్లల పంపిణీ కార్యక్రమం చీరల పంపిణీ కార్యక్రమం లాంటి అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తూ నిందితులకు బాసటగా నిలుస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని, వినోద్ ఇప్పటికైనా నిందితులను శిక్షించడానికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, సీనియర్ నాయకులు పానుగంటి మధు, మోటపలుకుల తిరుపతి, కాసెట్టి నాగేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా ఫూలే ఆశయ సాధనకు అందరూ పాటుపడాలి

- మంచిర్యాలలో ఫూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి - పూలే వర్ధంతి సందర్భంగా మంచిర్యాలలో బహుజన సమ్మేళనం



**మంచిర్యాల, 28, నవంబర్ (ప్రజాజ్యోతి) :** సమాజంలోని మెజార్టీ వర్గాల న్యాయమైన హక్కుల కోసం 170 ఏళ్ల క్రితమే సామాజిక న్యాయపోరాటాన్ని కొనసాగించిన మహాత్మా పూలే అందించిన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి అందరూ పాటుపడాలని వక్తలు అన్నారు. మహాత్మా పూలే 135 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మంచిర్యాల పూలే భవన్ లో ఏర్పాటు చేసిన బహుజన సమ్మేళనంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. మహాత్మా పూలే చేసిన పోరాటాల కారణంగానే నేడు బడుగు వర్గాలు సమాజంలో గౌరవ జీవనాన్ని, పదవులను దక్కించుకోగలిగారని, పూలే ఆశయాన్ని ముందు తీసుకెళ్తేనే ఆయన కోరుకున్న సామాజిక న్యాయం సిద్ధిస్తుందన్నారు. కొందరు స్వార్థపరులు సృష్టించిన కుల వ్యవస్థను నిర్మూలించి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం దక్కడానికి పూలే దంపతులు నిరంతరం కృషి చేశారని, తమ స్వార్థం చూసుకోకుండా భవిష్యత్ తరాల మేలు కోసం పోరాడిన పూలే రచనలని అందరూ చదవాలని వక్తలు కోరారు. బహుజన వర్గాల ప్రజలు మెజార్టీగా ఉన్న మంచిర్యాల పట్టణంలో పూలే విగ్రహాన్ని సత్వరం ఏర్పాటు చేయాలని, పూలే అందించిన బహుజన చైతన్యాన్ని ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కులం పేరుతో విడిపోకుండా బహుజన చైతన్యంతో పోరాడితేనే మనువాదాన్ని ఓడించగలమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు జడ్జి కనికరం రాజన్న, బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, సామాజిక ఉద్యమ నాయకులు కామిల్ల జయరావు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు దేవి పోచన్న, మామిడి సత్యనారాయణ, వేముల అశోక్, మొగలి లక్ష్మణ్, కైలాసం, చలమల్ల అంజయ్య, షబ్బీర్ పాషా, అన్నం రమేష్, రాజన్న చారి, తాడూరి పోషన్న, పెద్దపల్లి కోటిలింగం, బుస్సా యాదగిరి, రవూఫ్, వేముల కిరణ్, పాటి రాజు, యుగంధర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

**పూలే భవన్ ప్రారంభోత్సవం...** ఈ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ బహుజన ఉద్యమ కేంద్రంగా పనిచేయనున్న పూలే భవన్ ను నిర్వాహకులు లాంఛనంగా ప్రారంభించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో పూలే భవన్ కేంద్రంగా సామాజిక న్యాయ ఉద్యమాలు కొనసాగించాలని ప్రారంభించిన రిటైర్డు జడ్జి కనికరం రాజన్న అభిలషించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మహాత్మా జ్యోతి బాపూలే

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడే నిజమైన నివాళలు
- బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు డా.ఉప్పు. కృష్ణంరాజు



**నిర్మల్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి మహాత్మా జ్యోతి బా ఫూలే అని జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు డా.ఉప్పు. కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం పూలే వర్ధంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలో జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అయన మరియు సంఘం సభ్యులు ఫులే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా బిసి ప్రజలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడే జ్యోతిబాపూలే గారికి నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్లు కత్రజు.అశోక్ చారి, సిరికొండ.రమేష్, జింక.లక్ష్మీ నారాయణ, పండారినతు, కొత్తూరీ.కిషన్ అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

- లక్ష్మణచంద మండల నాయకులు బీజేపీ లో చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



**నిర్మల్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వడ్యాల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్, తాజా మాజీ వార్డు మెంబర్ సాగర్, కనకాపూర్ గ్రామ నాయకులు తిరుపతి తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు గడప గడపకు చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నయ్య, తాజా మాజీ ఎంపీపీ అడ్వాల రమేష్, మండల నాయకులు లక్ష్మణ్, గోవర్ధన్, లింగాగౌడ్, రమణ గౌడ్, వేణుగౌడ్, గంగాధర్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 4మండలాలకు సర్పంచ్ ఎన్నికల సమన్వయకర్తల నియామకం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లో మొదటి విడుతలో జరగనున్న సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలకు గాను సమన్వయకర్తల్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువెడ్మ బొజ్జపటేల్ నియమించారు ఖానాపూర్ మండలానికి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం యూసఫ్ ఖాన్ మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ నిమ్మల రమేష్ పట్టణ పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కడార్ల గంగ నర్సయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పిఎసిఎస్ ఖానాపూర్ అమంద శ్రీనివాస్ సత్తనపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కాగా కడం మండలానికి పడగల భూషణ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతన్ రెడ్డి లీగల్ సెల్ పార్టీ మాజీ అడ్వైజర్ సత్యనారాయణ శ్రీనివాస్ రెడ్డిలు మాజీ జెడ్పిటిసిలు నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ సతీష్ రెడ్డి మాజీ కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ ఆర్టిఏ సభ్యులు నియమించగా దస్తురాబాద్ మండలానికి రమేష్ రావు పి ఎ సి ఎస్ చైర్మన్

నరేందర్ రెడ్డి ఎక్స్ సర్పంచ్ రాజేశ్వర్ ఎంపిటిసి గుడిసిరాల్ రాజేశ్వర్ ఎక్స్ ఎం పి టి సి కిషన్ మాజీ ఎంపీపీ పుణ్య నాయక్ ఏఎంసి డైరెక్టర్ కాగా పెంబి మండలంలో స్వప్నిల్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు స్వామి ఎస్సీ సెల్ పుప్పాల శంకర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మోహన్ రెడ్డి రమేష్ అశోక్ రావు మహేందర్ ఏఎంసీ డైరెక్టర్లు సుంగు కోరుకొంటి టేకం భీమ్రావు లను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు బొజ్జపటేల్ ప్రకటనలో తెలిపారు సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నిక పూర్తయ్య వరకు బాధ్యతాయుతంగా పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రస్తుతం అభ్యర్థిత్వాన్ని పోటీ లేకుండా నిలిపేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

## కంటి సంరక్షణ మన అందరి బాధ్యత

- బాధనకుర్తి గ్రామ పెన్షన్ దారులకు అవగాహన
- చిత్ర మిషన్ ఐ కేర్ ఫౌండేషన్ చైర్మన్ దాస్ రెడ్డి మల్ల వెల్లడి



**ఖానాపూర్ నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని భాదనకుర్తి పోస్ట్ ఆఫీస్ ప్రాంగణంలో కంటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కంటి చూపును కాపాడు కోనేందుకు అవగాహన కలిగి వుండాలని చిత్ర మిషన్ ఐ కేర్ ఫౌండర్, చైర్మన్, కంటి వైద్య సహాయకులు ఏసుదాస్ రెడ్డిమల్ల అన్నారు ఈ మేరకు శుక్రవారం ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తి గ్రామంలో వృద్ధాప్య, వితంతు, బీడీ కార్మిక ,పెన్షన్ దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత కాలంలో చిన్న పిల్లల నుంచి పెద్దల దాకా సెల్ ఫోన్ స్క్రీన్ ,టీవీ,లు చూడటం పరిపాటిగా మారిందని, దీనివల్ల కంటి చూపు మీద భారం పడి కన్ను బలహీనతకు గురి అవుతుందని,దీంతో ప్రజలు ఆర్థిక,ఆరోగ్య నష్టాల బారిన పడే ప్రమాదం వుంటుందిఅన్నారు అలా కాకుండా తమ కంటి కాపాడుకునే బాధ్యత తమ చేతుల్లోనే ఉందని, తగు ఆహార అలవాట్లు కనీస జాగ్రత్తలు తీసుకుంటే కంటి చూపును జీవితకాలం కాపాడుకోవచ్చునని అన్నారు. ఈ మేరకు పలు ఆరోగ్య సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు, పెన్షన్ వితరణ అధికారి నాగరాజు లబ్ధిదారులు, గ్రామస్తులు పలువురు ఉన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూల

### - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి): తన భార్య సావిత్రిభాయ్ పూలేతో కలిసి బాలికల కోసం దేశంలో మొదటి పాఠశాలను స్థాపించి మహిళలకు విద్యాబోధన చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతి బాపూలే అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షతను తొలగించి సామాజిక సమానత్వం కోసం ఉద్యమించిన సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త సంఘ సంస్కర్త పూలే అన్నారు. దళిత వర్గాల అభివృద్ధి, సాధికారత కోసం ముందుకు తీసుకువచ్చి మహిళలకు కూడా విద్య అందించాల్సిన అవసరాన్ని ఉందని తన సతీమణి సావిత్రి భాయ్ తో విద్యాభ్యాసం చేయించిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, పట్టణ మాజీ కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్, మధుగౌడ్, యాదగిరి, శరవంద, విభూది నారాయణ, వినోద్ గౌడ్, బొంబాయి మన్నెకొండ, పరుశురాం, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ ఎస్టి, ఎస్సి, బిసి, మైనార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లపై రైతులకు నూతన మార్గదర్శకాలు

మహబూబ్‌నగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో): మిడ్జిల్ మండలం రాణిపేటలోని పత్తి మిల్లును శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతులు పత్తిని సీసీఐ కేంద్రాలకు విక్రయించే అంశంపై స్పష్టతనిచ్చిన అదనపు కలెక్టర్, ఎకరాకు 7 క్వింటాళ్ల వరకు కేంద్ర ప్రభుత్వం నేరుగా అమ్ముకునే అనుమతి ఇచ్చిందని తెలిపారు. అయితే 7 క్వింటాళ్లకు మించి పత్తి దిగుబడి వచ్చిన రైతులు, సంబంధిత గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని



సంప్రదించి దిగుబడి పత్రం పొందాలని, ఆ పత్రంతో సీసీఐ కేంద్రంలో తమ పత్తిని విక్రయించవచ్చని వివరించారు. అతను రైతులకు సూచిస్తూ "ఎవరూ తొందరపడి తక్కువ ధరకు పత్తిని అమ్మకండి. ప్రభుత్వ విధానాలను వినియోగించుకుంటే రైతులకు లాభం తప్ప నష్టం ఉండదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, పత్తి సాగుదారులు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి మిత్రులు ఆర్థిక సహాయం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి): తమతో పాటు కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు బండారి కురుమూర్తి అనే వ్యక్తి అనారోగ్య కారణంగా మృతి చెందడంతో తమ స్నేహితుడి కుటుంబానికి ఏ విధంగానైనా అండగా నిలవాలన్న ఉద్దేశంతో చిన్ననాటి మిత్రులు స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబానికి భరోసా



కల్పించారు. గత కొన్ని రోజుల క్రితం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణానికి చెందిన బండారి కురుమూర్తి వ్యక్తి అనారోగ్య కారణంతో మృతి చెందాడు. తమతో పాటు కలిసి చదువుకున్న మిత్రుడు అనారోగ్య కారణంగా చనిపోవడం వల్ల ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల - 2008 బ్యాచ్ మిత్రబృందం 33,000 ఆర్థిక సహాయం చేసి స్నేహానికి మించింది మరొకటి లేదు లేదు అని అందరికీ ఆదర్శంగా నిలిచారు.

## దీక్ష దివస్ కార్యక్రమానికి నేతలందరూ హాజరుకావాలని పిలుపు

దామరగిద్ద నవంబర్ 28(ప్రజాజ్యోతి): నారాయణపేట జిల్లా సింగారం ఎక్స్ రోడ్ సమీపంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటలకు దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి దామరగిద్ద



మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీనియర్ నేతలు అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్య నాయకులు సోషల్ మీడియా సభ్యులు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం

నాగర్ కర్నూల్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారంపై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టండి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి జీ-1 కార్యాలయంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మీడియా సెంటర్ ను ప్రారంభించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారంపై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోజువారి దినపత్రికలతో పాటు టివిలో



వివిధ ఛానల్స్ తో పాటు లోకల్ ఛానల్స్ ను పర్యవేక్షించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.

అనంతరం హెల్ప్లైన్ డేస్ సెంటర్ ను ప్రారంభించారు. 08540 230201 నెంబర్ అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఎవరైనా ఫిర్యాదులు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్లు సిబ్బంది 24 గంటలు ఉంటూ ఫిర్యాదులను స్వీకరించిన నమోదు చేసి, వెంటనే పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, రాము, శివ, వెంకటయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికార అహంకార గర్జన - జడ్చర్ల పోలీసులపై కాంగ్రెస్ నేతల దౌర్జన్యం

### - కాంగ్రెస్ పాలనలో " పోలీసులు" కూడా భయపడే రోజులు వచ్చాయి

### - కాంగ్రెస్ రాజ్యంలో పోలీసుల దౌర్భాగ్యం!

మహబూబ్ నగర్ నవంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవధిలో శాంతి భద్రతలు పూర్తిగా కూలిపోయాయని మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటనపై స్పందించిన ఆయన, "కాపాడాల్సిన పోలీసులకే రక్షణ లేకుండా పోయింది. నాయకులే పోలీసుల కాలర్ పట్టే స్థాయికి రాష్ట్ర పరిస్థితి దిగజారింది. ఇది ప్రజాస్వామ్య పాలనా.? లేక అరణ్య రాజ్యమా.?" అని ప్రశ్నించారు. ఇటీవల జడ్చర్లలో జరిగిన ఓ యాక్సిడెంట్ కేసులో రాజి కుదరలేదన్న కారణంతో భూత్పూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలీస్ స్టేషన్‌లోకి దూసుకెళ్లి డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ గల్లాపట్టడం, తోసేయడం, వారించడానికి వెళ్లిన ఎస్సై జయ ప్రసాద్ పై దుర్భాషలు ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచిందని



లక్ష్మారెడ్డి మండిపడ్డారు. "రాష్ట్రంలో నాయకులే గన్‌లు తీసి ప్రజలను బెదిరించే స్థితి ఏర్పడింది. సచివాలయంలోనే గన్నుతో బెదిరించిన ఘటన అందరికీ గుర్తే. ఇప్పుడు అదే సంస్కృతి పోలీస్ స్టేషన్ల వరకు చొరబడి అధికారం అడ్డంగా ఉపయోగించే స్థాయికి చేరింది" అని విమర్శించారు. పోలీసులు అధికార పార్టీకి వంగి వత్తాసు పలుకుతున్నారనే కారణంగానే ఇలాంటి సంఘటనలు పెరుగుతున్నాయని, చట్టం ముందు అందరూ సమానమనే భావనను పోలీసులు కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులపై దాడికి పాల్పడిన నాయకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "పోలీసులు ఎవరు అయినా సరే - అధికార పార్టీనా.? లేక ప్రతిపక్షమా.? అని కాకుండా చట్ట ప్రకారం వ్యవహరించాలి. లేకపోతే రాష్ట్రంలో శాంతి భద్రతలు గాలిలో దీపంలా మసకబారిపోతాయి" అని లక్ష్మారెడ్డి హెచ్చరించారు.

## మానవ అక్రమ రవాణాపై జిల్లా పోలీసుల ప్రత్యేక దృష్టి

మహబూబ్ నగర్ నవంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) "ప్రజా భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత" అని జిల్లా ఎస్పీ డి.జానకి పేర్కొన్నారు. వారి ఆదేశాల మేరకు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం నవంబర్ నెలలో జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో మొత్తం 24 అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. హైదరాబాద్ మహిళా భద్రతా విభాగం ఆదేశాలు మరియు ఇంటర్‌పోల్ ఆధ్వర్యంలో జరుగుతున్న "ఆపరేషన్ స్ట్రోమ్ మేకర్స్%-%3" ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టబడినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ నవంబర్ 10 నుంచి 21 వరకు కొనసాగింది.

డ్రైవ్‌లో భాగంగా జిల్లాలో మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ ఎక్కువగా సంభవించే 40 హాట్‌స్పాట్ ప్రాంతాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు మైనర్లను రక్షించారు. పోతనపల్లి గ్రామంలో గొర్రెల కాపరులుగా పనిచేస్తున్న ఇద్దరు చిన్నారులను రక్షించి ఓపెన్ షెల్టర్‌కు తరలించారు. ఈ ఘటనపై మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేశారు. బేకరీ బట్టీలో పనిచేస్తున్న మరో మైనర్‌ను




రక్షించి 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో యజమాని పై కేసు నమోదు చేశారు. అదనంగా ఆరుగురు చిన్నారులను తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ చేసి ఇకపై పనిలో పెట్టొద్దని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, అవయవాల విక్రయం, బాల కార్మిక వ్యవస్థ, పిల్లల అక్రమ దత్తత, మహిళలు - బాలికలపై నేరాలు, వ్యభిచార కేంద్రాల నిర్వహణ, గర్భవిచ్ఛిన్నం వంటి అంశాలపై ప్రజలకు సమాచారం అందించారు. పిల్లలను పాఠశాల వయస్సులో పనుల్లో పెట్టుకోవడం, గొర్రెల కాపరులుగా, బట్టీల్లో ఉద్యోగాలు చేయించడం చట్టపరమైన నేరమని పోలీసులు హెచ్చరించారు. ఫిర్యాదులు, అనుమానాలు లేదా సమాచారం అందించాలనుకునే వారు డయల్ 100 లేదా ఏ హెచ్ టి యు హెల్ప్‌లైన్ 8712680066 నంబర్‌కు సమాచారం ఇవ్వవచ్చు. సమాచారదాత వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు పేర్కొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ మఖ్తల్ పాఠశాలలో సేవ్ నేచర్ పోస్టర్లు విడుదల

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి): చేతి సంచితో మార్కెట్ కు వెళ్లడం, స్టీల్ వాటర్ బాటిల్స్ లంచ్ బాక్స్ ఉపయోగించడం విద్యార్థులు అలవాటు చేసుకోవాలి,పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం ఇంటి ఆవరణలో చిన్న చిన్న ముక్కలు పెంచడం వంటి బాధ్యతలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రధానాచార్యులు కుర్మయ్య తెలిపారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ మఖ్తల్ పాఠశాలలో తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ మరియు కాలుష్య



నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్ మెంట్ అనే అంశానికి సంబంధించిన పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. దాంట్లో భాగంగా పాఠశాల ప్రధానాచార్యులు కుర్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్లాస్టిక్ లంచ్ బాక్స్ , వాటర్ బాటిల్స్ ఉపయోగించకూడదని వాటికి బదులుగా స్టీల్ వస్తువులు వాడాలని తెలిపారు. అదేవిధంగా మార్కెట్ వెళ్ళినప్పుడు ఖచ్చితంగా చేతి సంచిని వాడాలని తెలిపారు. ప్లాస్టిక్ తో ప్రాణాంతక వ్యాధులు వస్తాయని వాటిని



నిరోధించడం ద్వారా మాత్రమే అందరి భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. విద్యార్థులు తమ ఇంటి ఆవరణలో చిన్న చిన్న మొక్కలను పెంచడం మరియు చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవడం చెత్తబుట్టలు ఉపయోగించడం వంటివి అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఇంటికి వచ్చిన అతిథులకు బంధువులకు స్టీలు గ్లాసులలోనే తేనీరు,లేదా పానీయాలు ఇవ్వాలని ప్లాస్టిక్ గ్లాసులను ప్లేటులను పూర్తిగా ఉపయోగించకుండా ఉండేలా యోజన చేసుకోవాలని అన్నారు. ఆరుబయట చెత్త కాల్చడం వలన గాలి కాలుష్యం అవుతుందని అలా చేయకుండా తడిచెత్త పొడి చెత్త వేరుగా చేసి చెత్తవాహనలలో వేయడం లేదా మొక్కలకు ఎరువుగా వేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్రీనివాస్ ,గోపాల్ రెడ్డి , సరస్వతీ , జయశ్రీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లపై రైతులకు నూతన మార్గదర్శకాలు

### అదనపు కలెక్టర్ సూచనలు

మహబూబ్‌నగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో): మిడ్జిల్ మండలం రాణిపేటలోని పత్తి మిల్లును శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతులు పత్తిని సీసీఐ కేంద్రాలకు విక్రయించే అంశంపై



స్పష్టతనిచ్చిన అదనపు కలెక్టర్, ఎకరాకు 7 క్వింటాళ్ల వరకు కేంద్ర ప్రభుత్వం నేరుగా అమ్ముకునే అనుమతి ఇచ్చిందని తెలిపారు. అయితే 7 క్వింటాళ్లకు మించి పత్తి దిగుబడి వచ్చిన రైతులు, సంబంధిత గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దిగుబడి పత్రం పొందాలని, ఆ పత్రంతో సీసీఐ కేంద్రంలో తమ పత్తిని విక్రయించవచ్చని వివరించారు. అతను రైతులకు సూచిస్తూ "ఎవరూ తొందరపడి తక్కువ ధరకు పత్తిని అమ్మకండి. ప్రభుత్వ విధానాలను వినియోగించుకుంటే రైతులకు లాభం తప్ప నష్టం ఉండదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, పత్తి సాగుదారులు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల భద్రతపై ఎస్పీ ఫోకస్

### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక సమీక్ష

మహబూబ్‌నగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట ఏర్పాట్లలో భాగంగా, నామినేషన్ కేంద్రాలు మరియు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎస్పీ దరావత్ జానకి శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.
నవాబ్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కారుకొండ, గురుంట, నవాబ్‌పేట నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ,



అక్కడి పరిస్థితులు, ప్రజల రద్దీ, భద్రతా చర్యల అమలును సమీక్షించారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కూడా పరిశీలించి, అవసరమైన చోట అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత ఎస్ఐ విక్రమ్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ వెల్లడించారు. "ప్రతి ఓటరుకూ భయభ్రాంతులు లేకుండా ఓటు వేయగల వాతావరణం కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత" అని స్పష్టం చేశారు. ఎన్నికల భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేస్తూ, అవసరమైతే అదనపు బలగాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేసే దీక్షా దివస్

### - కేసీఆర్ ఆమరణ దీక్షే తెలంగాణకు మార్గదర్శక అగ్ని : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో) తెలంగాణ కోసం దశాబ్దాల పాటు సాగిన రాజీలేని పోరాటంలో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష చారిత్రాత్మక మలుపు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా. సి. లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శని వారం జరగనున్న దీక్షా దివస్ కార్యక్రమం కోసం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, అమరవీరుల స్థూపం, బీఆర్ఎస్ పార్టీ జిల్లా



కార్యాలయంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "తెలంగాణ రాష్ట్రం కేవలం రాజకీయ నిర్ణయం కాదు%ౌ% అది తెలంగాణ ప్రజల నిబద్ధత, త్యాగం, నిరసనలు, అమరవీరుల రక్తపు ధర. కేసీఆర్ గారి నిరాహార దీక్ష ప్రజల్లో జ్వాలలు రాజేసి, ఉద్యమానికి కొత్త ఊపు తీసుకువచ్చింది" అన్నారు.జిల్లా నలుమూలల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
"మన చరిత్రను, మన పోరాటాలను, అమరవీరులను గుర్తు చేసుకునే రోజు ఇది. ఈ తెలంగాణ అభివృద్ధి, స్వాభిమాన తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాన్ని మరువకూడదు" అని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పునరుద్ఘాటించారు.
దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయని తెలిపారు.

## కీర్తన గోల్డ్ లోన్స్ నుంచి కస్టమర్‌కు 2.5 లక్షల ఇన్సూరెన్స్ క్లెయిమ్



**పరకాల, నవంబర్ 28,(ప్రజా జ్యోతి) :** కీర్తన గోల్డ్ లోన్స్‌లో గోల్డ్ లోన్ తీసుకున్న పెరుమాండ్ల కృష్ణ అనుకోని మరణం నేపథ్యంలో, సంస్థ వారి కుటుంబానికి 2,50,000 లైఫ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను విడుదల చేసింది. కృష్ణ 19-08-2025న 4.50 లక్షల గోల్డ్ లోన్‌తో పాటు లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. ఆయన 18-09-2025న మరణించగా, సంస్థ అక్టోబర్ 30న క్లెయిమ్‌ను మంజూరు చేసింది. ఈ చర్య కీర్తన గోల్డ్ లోన్స్ సంస్థ కస్టమర్ భద్రతపై చూపుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## తుఫాన్ బాధితులకు రేషన్ బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**హసన్‌పర్తి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** మొంథా తుఫాన్ ప్రభావంతో గోపాలపురం పరిధిలోని పలు కాలనీల్లో ఇళ్లు, జీవనోపాధి దెబ్బతిన్న 272 నిరుపేద కుటుంబాలకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల ఇబ్బందులు పడ్డ ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆకలికి గురికాకుండానే తక్షణ సహాయంగా బియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. అవసరమైతే మరింత సాయం అందించేందుకు అధికారులను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ప్రజల కష్టం తమ కష్టమేనని, ఎల్లప్పుడు ఇబ్బందుల్లో ప్రజల వెంట ఉంటామని అన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం కోటి మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఆ మాట ప్రకారం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నామని హైలైట్ చేశారు. ఈ పథకంపై కొంతమంది కావాలనే అపప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కుటుంబం, గ్రామం, దేశం అభివృద్ధికి మహిళల పాత్ర కీలకమని, మహిళలు పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. మామునూరు విమానాశ్రయం ఘనత కాంగ్రెస్‌కేనని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ప్రజా ప్రతినిధులుగా రాణించాలని సూచించారు. పదేళ్ళ అధికారంలో ఉన్నా హామీలను అమలు చేయని వారే ఇప్పుడు విమర్శలు చేస్తున్నారని, ప్రజలు మోసం చేసినవారికి సరైన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. నాయకులుగా కాక ప్రజా సేవకులుగా ముందుకు వెళ్తామని, మహిళల ఆశీర్వాదం ప్రజా ప్రభుత్వానికి బలం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పూలేకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, కుడా చైర్మన్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28, (ప్రజాజ్యోతి) :** మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరియు ములుగు రోడ్డులో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , కు డా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి.ఎమ్మెల్యే మాట్లాడుతూ, పూలే చూపిన సమానత్వం, న్యాయం, విద్యా హక్కుల మార్గం నేటికీ సమకాలీనమేనని చెప్పారు. సమాజం ముందుకు వెళ్లాలంటే విద్యే ఏకైక సాధనమని పూలే ఇచ్చిన సందేశాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. పూలే సిద్ధాంతాలు అందరికీ ప్రేరణగా ఉండాలని, ఆ విలువలను ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బలపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇవి శ్రీనివాస్ రావు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నాల పవన్‌కుమార్‌కు పిహెచ్‌డి పురస్కారం



**హసన్‌పర్తి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :** వరంగల్ కిట్స్ కళాశాలలో ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న చిన్నాల పవన్‌కుమార్‌కు హైదరాబాద్ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పిహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి తెలిపారు. పవన్‌కుమార్“లో పవర్ డిజిటల్ సర్క్యూట్ల రూపకల్పనలో డ్యూయల్ గేట్ టన్నెల్ టీఎఫ్ఈటీ వినియోగం”పై తన పరిశోధనను సమర్పించినట్టు వెల్లడించారు. ప్రొఫెసర్ శివాని మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ పరిశోధనలో భాగంగా డ్యూయల్ గేట్ టీఎఫ్ఈటీ నమూనాలను అభివృద్ధి చేసి, వివిధ పదార్థాలతో అనుకరణలు చేపట్టినట్లు తెలిపారు. అంతేకాదు జాతీయ-అంతర్జాతీయ పత్రికల్లో తొమ్మిది పరిశోధన వ్యాసాలు ప్రచురించినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిట్స్ యాజమాన్య సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, పి.నారాయణరెడ్డి, వొడితల సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోకరెడ్డి పవన్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కోమల్‌రెడ్డి, డీన్ వేణుమాధవ్, విభాగాధిపతి డా.వెంకటేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొండూరులో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు మహిళా సంఘాలు
- గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి
- దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి





**రాయపర్తి నవంబర్ 28 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు శుక్రవారం నిర్వహించిన దుర్గమ్మ దేవి అమ్మవారి పండుగ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే ని గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజల అభ్యున్నతి కోసం దేవీ ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా హాజరై, గ్రామస్తులతో మాటలాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని సాంప్రదాయ కార్యక్రమాల్లో ప్రజలతో కలిసి పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన ఇద్దరు నాయకులు, భవిష్యత్‌లో గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. దుర్గమ్మ పండుగ వేడుకలు ఉత్సాహంగా కొనసాగగా, ప్రజాప్రతినిధులు, మండల పార్టీ శ్రేణులు, గ్రామ మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు బహుజనుల రాజ్యాధికారమే పరిష్కారం

- చింతకింది కుమారస్వామి



**నల్లబెల్లి/ నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ బహుజన వర్గాలు రాజ్యాధికారంలోకి రావడం తప్పనిసరి అని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘనంగా అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.అగ్రవర్ణ బ్రాహ్మణీయ వ్యవస్థ వందల ఏండ్లుగా శూద్రులను అస్పృశ్యులుగా, అంటరాని వారిగా పక్కన పెట్టిందని, అలాంటి సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా పూలే దంపతులు జీవితాంతం పోరాడిన విషయాన్ని స్మరించారు. విద్య ద్వారానే బహుజన వర్గాలు సాధికారత సాధించగలరని, ఆ దిశగా మహిళలకు కూడా విద్యావకాశాలు కల్పించడం పూలే చేసిన అత్యున్నత సేవల్లో ఒకటేనని పేర్కొన్నారు. సాహు మహారాజ్ కాలంలో 1902లోనే కొలాపూర్ సంస్థానంలో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయించడంలో పూలే పాత్ర ఎంతో గొప్పదన్నారు.నేటికీ విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలను దూరం చేసే కుట్రలను అగ్రవర్ణ ఆధిపత్య పార్టీలే నడిపిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ రంగాల ప్రైవేటీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, బహుజనులు పాలనలోకి వచ్చినప్పుడే పూలే కలలు నెరవేరుతాయని అన్నారు.కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు పరికి కోర్నేలు, బొట్ల ప్రతాప్, నాగెల్లి ప్రకాష్, సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతికుమార్, కన్నం ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు కొండి అశోక్, పొడేటి కిషోర్ సామేల్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివాస్ కార్యక్రమం విజయవంతం చేయాలి..

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, నవంబర్ 28, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి స్మరించుకునేందుకు నిర్వహిస్తున్న “దీక్షా దివాస్” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన నిరాహార దీక్షలు, ప్రజల్లో నింపిన ఉత్సాహాన్ని గుర్తు చేసుకునేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమ వివరాలు: 29-11-2025 (శనివారం), ఉదయం 10 గంటలకు హనుమకొండ, నక్కలగుట్ట - కాళోజి సెంటర్ (కోర్టు పక్కన) నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఎక్కువ సంఖ్యలో హాజరై దీక్షా దివాస్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## లోకల్ బాడీ ఎలక్షన్ సన్నాహక సమావేశం



**నర్సంపేట నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఏనుగుల తండా ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన నర్సంపేట రూరల్ బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహ రాములు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను తండాలను అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ గిరిజనులకు పోడు భూములకు అక్కుపత్రాలు ఇచ్చి వారికి రైతుబంధు రైతు భీమా బ్యాంకు రుణాలు అందించిన బిఆర్ఎస్ పార్టీ బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ 17 శాతం రిజర్వేషన్ కూడా నేడు బీసీలకు ఇవ్వలేదు.... గత రెండు సంవత్సరాలుగా గ్రామాలను అభివృద్ధి చేయని కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలలో ఓటు అడిగే హక్కు లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రిజర్వేషన్లు అంత డ్రామా పాత పద్ధతిలోనే పాత రిజర్వేషన్ ప్రకారం ఓట్లు పెట్టాలని కోర్టు చెబితే బీసీలకు కొన్ని మండలాలలో ఒక్క స్థానం కూడా ఇవ్వలేదు. యూరియా బస్తా దొరకక రైతులు అరి గోసపడ్డారు... తుఫాన్ లో నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు సర్వే చేయించి నష్టపరిహారం ఇవ్వలేదు ప్రజలను రైతులను రోడ్లమీదకి లాగింది కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదు అదేవిధంగా ఆడబిడ్డల పెండ్లికి తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసినాడు చదువుకున్న అమ్మాయిలకు స్కూటీలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆడబిడ్డలను మోసం చేసిన ముఖ్యమంత్రికి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ భూక్య వీరన్న గ్రామ కమిటీ అధ్యక్షుడు బానోతు జై కిసాన్ మాజీ సర్పంచ్ బానోతు స్వాతి రవి భూక్య బాబురావు ధరావత్ వీరన్న పితవత్ కిషన్ బోడ కిరణ్ బోడ బద్రు భూక్య సుమన్ బానోతు రవికుమార్ భానోతు సీతారాం ధారావతు లక్ష్మణ్ కళ్ళెపెల్లి సురేష్ గోడ భజన్ లాల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి పార్టీలను భూస్థాపితం చేస్తాం

- బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 28, (ప్రజా జ్యోతి) :** మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలో పూలే దంపతుల విగ్రహాలకు బీసీ జేఏసీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించకుండా సర్పంచ్ ఎన్నికలకు వెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.బీసీలకు సరైన న్యాయం చేయడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ విఫలమయ్యాయని, రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణకు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రెండు పార్టీల ద్వంద్వ వైఖరిని ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డా. చిర్ర రాజు గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, డా. సంగాని మల్లేశ్వర్, బోనగాని యాదగిరి, తమ్మేలా శోభరాణి, భీమగాని యాదగిరి, కాసగాని అశోక్ గౌడ్, సమ్మయ్య, బక్కి అవినాష్ పటేల్, తెల్ల సుగుణ, కిషోర్, ప్రమోద, మానస తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

- కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాగరాజు




**వర్ధన్నపేట నవంబర్ 28, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, లయాబర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొల్లులేటి సంధ్య - వెంకన్నతో పాటు సుమారు 50 మంది కార్యకర్తలు శుక్రవారం హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే, నాగరాజు వారి చేరికను అభినందించారు. అంతకుముందు ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో లేబర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లేబర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన నోడల్ అధికారి ఓదెల ప్రార్ధసారథి



**నల్లబెల్లి/ నవంబర్ 28( ప్రజా జ్యోతి) :** నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామ పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా స్థాయి ప్రత్యేక బృందం తనిఖీ చేసింది. నోడల్ అధికారి వోదెల పార్థసారథి, టీం సభ్యులు తాటిపెల్లి చైతన్య, పాఠశాల హెడ్‌మాస్టర్ ?కర్ణకంటి రాంమూర్తి సమక్షంలో ప్యానల్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఉదయం ప్రార్థన సమయంలో ప్రారంభమైన ఈ తనిఖీ సాయంత్రం పాఠశాల ముగింపు వరకు కొనసాగింది. పాఠశాల పనితీరు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, విద్యార్థుల ప్రగతి, మౌలిక వసతులు, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన నాణ్యత మొదలైన అంశాలు విపులంగా పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయుల లెసన్‌ప్లాన్స్, పీరియడ్‌ప్లాన్స్, బోధన అభ్యసన సామాగ్రి, రికార్డులు,ఫార్మాటివ్ సమ్మేటివ్ పరీక్షల జవాబు పత్రాలు కూడా ఖచ్చితంగా పరిశీలించారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, అలైన్‌మెంట్ రికార్డులు, అలాగే విద్యార్థుల ఆటలు, పాటలు, స్కిట్స్, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే తీరు కూడా బృందం సమీక్షించింది. పాఠశాల మొత్తం పనితీరు పట్ల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. భవిష్యత్తులో మరింత మెరుగైన విధంగా పనిచేయడానికి అవసరమైన కొన్ని సూచనలు, సలహాలు అందజేసారు

## రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నామాని సాంబయ్య



**పరకాల, నవంబర్ 28, (ప్రజాజ్యోతి) :** రాష్ట్రపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గంలో సీనియర్ నాయకులు నామాని సాంబయ్యకు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నియామకం జరిగినట్లు జిల్లా అధ్యక్షులు కామగోని రాంబాబు ప్రధాన కార్యదర్శి వేమూనూరి రాంబాబులు తెలిపారు. ప్రస్తుతం నామాని సాంబయ్య పరకాల మండలం నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూన్నారు, గతంలో వీరు ఉమ్మడి వరంగల్ జిల్లాకు అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గంలో వివిధ హోదాలలో పనిచేసి ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సమావేశం లో నామాని సాంబయ్య మాట్లాడుతూ నన్ను రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు డాక్టర్ ఆట సదయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, రాష్ట్ర అదనపు కార్యదర్శి గా ఎంపికయినా సూర రమేష్, రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ మెంబర్ గణపతి, రాష్ట్ర కౌన్సిలర్లు భీమానాధుని రవి, సుధాకర్ రెడ్డి, అన్ని మండలాల భాద్యులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సి కార్పొరేషన్ చైర్మన్‌ని కలిసిన వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్



**వర్ధన్నపేట నవంబర్ 28 ప్రజాజ్యోతి :** ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ స్వగృహం నందు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య శుక్రవారం కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య సంవత్సర పదవి కాలాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ఆశీస్సులతో, సహకారముతో దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శుభసందర్భంగా వెంకటయ్య కుటుంబ సభ్యులతో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నగరాగారి ప్రీతం ని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి నవంబర్ 28 ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో శుక్రవారం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలకు తెలియజేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేయాలని,పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని దిశానిర్దేశం చేసినరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు చేరికల కమిటీ కన్వీనర్, జిల్లా పార్టీ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా పూలే వర్ధంతి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 28, (ప్రజా జ్యోతి) :** మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా హంటర్ రోడ్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ జ్యోతిబా పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ బడుగు వర్గాలకు అండగా ఉన్న పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. బీఎసీల కుల గణన చేపట్టడం మోడీ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమని, గత కాంగ్రెస్ ప్రభుత్వాలు దీనిని నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. దేశవ్యాప్తంగా బీజేపీ బీసీలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న పార్టీ అని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావు అమరేందర్ రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, పూర్ణచారి, శ్రీనివాస్ రావు గౌడ్, నాను నాయక్, సదానందం, పెరుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన యువకుడు నీలం శేఖర్



**జఫర్ గడ్ నవంబర్ 27 ప్రజాజ్యోతి :** జఫర్ గడ్ మేజర్ గ్రామ పంచాయి తీ సర్పంచ్ అభ్యర్థి గా స్థానిక యువనాయకుడు నీలం శేఖర్ శుక్రవారం నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ నన్ను సర్పంచు గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి తో పాటు గా యువకుల సహకారం తో ముందుకు వెళ్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికాయల సురేష్, రాజశేఖర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ: తహసిల్దార్ దయానందం

### నామినేషన్ కేంద్రాల పరిశీలించిన తహసిల్దార్

తుంగతుర్తి, నవంబర్ 28,(ప్రజా జ్యోతి): గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం తుంగతుర్తి మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ను మండల తహసిల్దార్ దయానందం మండల పరిధిలోని వెంపటి





అన్నారం గ్రామాలలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాలను పరిశీలించి ఎన్నికల రిటర్నింగ్ అధికారులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం తాహసిల్దార్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ అని, ప్రతి అభ్యర్థి నిబంధనలను పాటిస్తూ సమయానికి నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియలో అర్హత పత్రాలు కౌంటింగ్ సంతకాలు, డిపాజిట్ మొత్తం వంటి అంశాలలో ఎలాంటి తప్పులు జరగకుండా అధికారులు పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. ఏ పార్టీ అభ్యర్థి అయిన లేదా కార్యకర్తలు శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలి

### ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎస్సై పి.బాబు

మదనపల్లి నవంబర్ 28 (ప్రజాజ్యోతి)
గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై అవగాహన కల్పించే దిశగా మఠంపల్లి మండలంలోని బక్కమంతుల గూడెం గ్రామంలో ఎస్సై పెద్దపంగు.బాబు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు.ప్రజలు రాజకీయ పార్టీలు ఎన్నికల్లో



ఎన్నికల సంఘం ప్రకటించిన నియమావళి అమలు ను పాటించాలని, సమన్వయంతో ఉండాలని.ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని ప్రజల కు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా గ్రూపులలో విమర్శనలు చేసే పోస్టులు పెట్టవద్దు.రాజకీయ విమర్శలు చేయవద్దని తెలిపారు.డీజెలకు పర్మిషన్లు లేవని తెలియజేసారు.ఎన్నికల నియమావళికి చట్ట విరుద్ధంగా ఎవరైనా అనుసరించినట్లయితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు శిక్షలు తప్పవని తెలియజేసారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే 87126860520 నంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్సై ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వివేక్, రవీందర్, రామాంజి, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరిక

ఆలేరు నవంబర్ 28 ప్రజా జ్యోతి :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దపాక దానమ్మ నరసయ్య, ఎండి మక్బుల్ పార్టీకి



రాజీనామా చేసి బిర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ శంకరయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు బిధాని బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్, మాజీ వార్డ్ అధ్యక్షుడు చంద్రారెడ్డి పాల సంఘం చైర్మన్ రాములు, స్వామి, శ్రీను బిక్షపతి, ముత్యం ,రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులకు పైసలెట్లా?

**ఎన్నికల వ్యయంపై ఆశావహుల ఆందోళన**

**డబ్బుల సర్దుబాటు కోసం పడరానిపాట్లు**

**30నుంచి రెండో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం**

నిడమానూరు, నవంబర్ 28(ప్రజాజ్యోతి): అన్నా.. రిజర్వేషన్ కలిసోచ్చింది. పోటీ చెయ్.. మద్దతుగా ప్రచారం చేస్తామని ఎమ్మెల్యే అంటున్నరు. బరిలో నిలవాలని పెద్దమనుషులు సైతం చెబుతున్నరు. అంతా బాగానే ఉంది కానీ.. పోటీ అంటే ఖర్చుతో కూడుకున్నది కదా.. ఎంతమంచి పేరున్నా తక్కువలో తక్కువ రూ.20 లక్షలు లేనిది గట్టెక్కలేం.నా కాడ కొంత ఉంది.. మా సడ్డకుడు కొంత అడ్జెస్ట్ చేస్తమంటున్నారు. ఐదో,పదో నువ్వు సూడు... గెలిచినంక నాకున్న అరఎకరం అమ్మి పైసలు అప్పజెప్త.ఇప్పుడు అమ్మితే



అడ్డికిపావుషేరు అడుగుతారు. కావాలంటే భూమినీ పేరు మీద రాసిస్తాము.

ఎన్నికల వ్యయం సర్దుబాటు కోసం ఆశావహుల తిప్పలు

ఎన్నికల ఖర్చు భయపెడుతుండడంతో కొం దరు పోటీకి వెనుకాడుతున్నారు. ప్రభుత్వ ఖజానాలో పరిస్థితి బాగోలేదని, రూ.లక్షలు ఖర్చుపెట్టి పోటీచేసి గెలిచినా మునపటి మాదిరిగా పెద్దగా ప్రయోజనం కూడా ఏమీ ఉండదని ఆశావ హులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రూ. లక్షలు ధారపోసి పోటీచేయడం కన్నా సైలెంట్గా ఉండడమే ఉత్తమని చాలామంది వెనుకడుగు వేస్తున్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ విడుదలైయింది. దీంతో పాటే మొదటి విడత నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైయింది. ఫలితంగా పల్లెల్లో అప్పుడే ఎన్నికల కోలాహలం నెలకొంది. గెలుపే లక్ష్యంగా భారీగా ఖర్చు చేసేందుకు ఆశావాహులు సైతం సిద్ధమవుతున్నారు. కొంతమంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరికొందరు ఆయా రాజకీయ పార్టీల మద్దతు కూడకట్టేందుకు వారిచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

**రూ.30లక్షల ఖర్చుకైనా సిద్ధం..**

మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో పోటీచేసే అభ్య ర్థులు రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఖర్చు చేసేందుకైనా వెనుకాడడం లేదు. మరికొందరు తమను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అభివృద్దికి డబ్బులు నజరానాగా ఇస్తామని వాగ్దానం చేస్తున్నారు. మేజర్ పంచాయతీలకు దీటుగా జనరల్ రిజర్వ్ అయిన మైనర్ గ్రామ పంచాయతీల్లోనూ పోటాపోటీగా ఖర్చు చేసేందుకు ఆశావహులు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. సర్పంచ్ పదవి కీలకం కావడం, నిధులన్ని సర్పంచ్ ఆధ్వర్యంలోనే ఖర్చు చేయనుండడంతో పోటీకి సై అంటున్నారు. ఒకవేళ సర్పంచ్ గా ఓడిపోయినా.. ఆ సెంటిమెంట్ తో వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనైనా ఓపదవి దక్కుతుందని ఆశపడుతూ ముందుకు సాగు తున్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

చిలుకూరు నవంబర్ 28 (ప్రజా జ్యోతి): చిలుకూరు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి బీజేపీ అభ్యర్థులను ఖరారు చేశామనిమండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ అన్నారు.బేతవోలు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బత్తిని శ్రీనివాస్,చిలుకూరు గ్రామంలో కొండా త్రివేణిలను ఏకగ్రీవంగా ప్రకటించారు.చిలుకూరు మండల కేంద్రంలో జరిగిన బీజేపీ ఎన్నికల సమీక్ష సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ అధ్యక్షత నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాజాగా జిల్లా పదవులకు ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెబోయిన వెంకటేష్ యాదవ్‌లకు మండల కార్యవర్గం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో బీజేపీ పోటీ చేస్తుందని,అభ్యర్థుల గెలుపుకు అవసరమైన మార్గదర్శకాలు



అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దొంతగాని రాములు, ఓరుగంటి పురుషోత్తం, బొలిశెట్టి కృష్ణయ్య, బత్తిని శ్రీనివాస్, మోదుగు శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, లింగారెడ్డి, కంచర్ల సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి రామినేని నరసింహ వర్మ,కొండా శీను,ఉపాధ్యక్షులు బోడ అనిల్ నాయక్,వన్నాపురం సతీష్,బేతావోలు గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగ సురేష్,యువ మోర్చా నాయకులు యశ్వంత్,కార్తీక్,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థి స్థానికులై ఉండాలి..

### కొత్త బ్యాంకు ఖాతా తీసుకోవాలి.. 21ఏళ్లు నిండిన వారే పోటీకి అర్హులు

నిడమానూరు,నవంబర్ 28(ప్రజాజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసే వ్యక్తి ఆ గ్రామంలో ఓటరుగా నమోదై ఉండాలని మార్గదర్శకాలు స్పష్టం




చేస్తున్నాయి. ఎన్నికల మొదటిదశ నామినేషన్లు గురువారం నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు పరిశీలిద్దాం.

-నామినేషన్ వేసేవారు కొత్తగా బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలి. నామినేషన్ వేసే రోజు న్యూ బ్యాం క్ అకౌంట్ జిరాక్స్ కాపీ జతపరచాలి.
-రోజు వారి ఖర్చు లెక్కలు ఈ బ్యాంక్ అకౌంట్ ద్వారానే నిర్వహించాలి.
-కులం సర్టిఫికెట్ ఇది వరకు ఉంటే సరిపోతుంది. లేకపోతే కొత్తగా సర్టిఫికెట్ (బీసీ, ఎస్సీ, ఎస్టీలు) తీసుకోవాలి.
-నామినేషన్ వేసే వ్యక్తికి 21 ఏళ్ల వయస్సు నిండి ఉండాలి.
-అభ్యర్థి, ప్రతిపాదకుడు సంతకం చేసిన నామినే షన్ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలి.
-ప్రతిపాదకుడు కచ్చితంగా సంబంధిత వార్డు ఓటర్ లిస్టులో నమోదై ఉండాలి.
-పోటీ చేసే అభ్యర్థి, ప్రతిపాదకుడు ఇంటి పన్ను లు చెల్లించి, గ్రామపంచాయతీ నుంచి నో డ్యూ సర్టిఫికెట్ తీసుకోవాలి.
-ఎన్నికల్లో పోటీకి సర్పంచ్ అభ్యర్థి రూ.2వేల డిపా జిట్ రుసుం చెల్లించాలి. వార్డు సభ్యుడు అభ్యర్థి రూ.500 డిపాజిట్ చెల్లించాలి.
-ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కుల ధ్రువీకరణప త్రాలను తప్పనిసరిగా ఇవ్వాలి. లేకుంటే.. నామినేషన్ ఫారంలోని పార్ట్-3లో డిప్యూటీ తహశీల్దార్ సంతకం చేయించాలి.
-రిజర్వుడు కేటగిరీ ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు ఎన్నికల నామినేషన్ డిపాజిట్ సర్పంచ్ అభ్యర్థి
-రూ.వెయ్యి, వార్డు సభ్యుడి అభ్యర్థి రూ.250 చెల్లించాలి.
-ఇద్దరు సాక్షుల స్వీయ ధ్రువీకరణతో అన్ని గడు లు పూరించి ఇవ్వాలి.
-రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఎన్నికల ఖర్చు ఖాతా నిర్వహిస్తానని చెప్పే డిక్లరేషన్ పై సంతకం చేయాలి.
-పోటీ చేసే అభ్యర్థులు తన గుర్తింపుకార్డు కోసం ఫొటోను ఇవ్వాలి.
-స్క్రుటీని రోజున నిర్ణీత సమయానికి రిటర్నింగ్ ఆఫీసర్ ఎదురుగా హాజరుకావాలి.

**-అవసరమైన పత్రాలు ఇవీ..**

-ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు.. కుల ధ్రువీకరణప త్రాలను జతచేయాలి.
-డిపాజిట్ సొమ్ము చెల్లించాలి.
-నేరచరిత్ర, స్థిర, చర, ఆస్తులు, విద్యార్హతలతో కూడిన అఫిడవిట్, ఇద్దరు సాక్ష్యాలతో సంతకాలు పెట్టించి ఇవ్వాలి.
-ఎన్నికల ఖర్చుల వివరాలను నమోదు చేసి ఇస్తా నని డిక్లరేషన్ ఇవ్వాలి.
-అఫిడవిట్ లో ఇద్దరు సాక్ష్యుల సంతకం, అభ్యర్థి సంతకం తప్పనిసరిగా ఉండాలి.
-ఎన్నికల వ్యయ డిక్లరేషన్లో అభ్యర్థి సంతకం ఉం డాలి.
-గ్రామపంచాయతీ నుంచి నో డ్యూ సర్టిఫికెట్
-బ్యాంకు అకౌంట్ జిరాక్స్ పత్రం

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నార్కట్ పల్లి, నవంబర్ 28 ( ప్రజా జ్యోతి ):
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలకు



ఆకర్షితులై మండల పరిధిలోని బెండల పాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ వంగాల రామదాసు 20 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారిని నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేయాలని సూచించారు.

## నాటు సారా స్థావరాలపై దాడి

మఠంపల్లి నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :
మఠంపల్లి మండలంలో నాటుసారా తయారీ స్థావరంలో ఎస్సై పెద్దపంగు బాబు మెరుపు దాడి చేశారు.మండలంలోని పాత దొనబండ తండ గ్రామంలో మాలోతు పీకు అనే వ్యక్తి తన వ్యవసాయ



పొలంలో అక్రమంగా దొంగ చాటుగా సారా తయారు చేయడానికి 50 లీటర్ల బెల్లం పానకమును ఊరబెట్టినాడు.నమ్మదగిన సమాచారం మేరకు పాత త%శీ%డ గ్రామంలోకి వెళ్లి అక్కడ మాలోతు పీకు పొలంలో సోదాలు నిర్వహించగా సారాయి కాయడానికి సిద్ధంగా ఉన్నటువంటి బెల్లం పానకం లభించింది వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి ఆ బెల్లం పానకమును పంచుల సమక్షంలో నిర్వీర్యం చేయటం జరిగింది.అనంతరం పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో ఏ గ్రామంలోనైనా ప్రజల ఆరోగ్యాలు పాడు చేసే ఈ సారాయిని అంతం చేయడానికి ప్రజలు సమాచారం ఇవ్వాలని 8712686052 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ పెద్దపంగు బాబు తెలియజేశారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

అనంతగిరి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):
సీనియర్ ఇనస్పెక్టర్ మరియు మండల మానిటరింగ్ అధికారి డి చంద్రకళ రైతులు అందరు అప్రమత్తంగా ఉండాలని మానిటరింగ్ అధికారి డి చంద్రకళ అన్నారు శుక్రవారం అనంతగిరి మండలంలోని వాయిలసింగవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అనంతరం రైతులతో మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు వచ్చినందువలన రైతులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు మరియు కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధింత మిల్లులకు తరలించాలని ఆమె అన్నారు రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుక వచ్చి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ పొందాలని ఆమె సూచించారు

# గంగమ్మ వాగు పరిశీలన

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**రామారెడ్డి నవంబర్ 28 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగు వంతెనను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.వంతెనకు అనుసంధానమయ్యే రహదారి భాగంలో ఏర్పడిన గుంతను పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు.అధికారులు వంతెన భద్రత,రహదారి పునరుద్ధరణ చర్యలు తక్షణ మరమ్మతుల పై చర్చించి,సంబంధిత శాఖలను వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, రహదారి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తక్షణం పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భనలో ఆర్అండ్బీ విభాగం నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.మోహన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రవితేజ, అలాగే రామరెడ్డి మండల రెవెన్యూ అధికారి తాసిల్దార్ ఉమలత ఆర్ఐ రవికాంత్ పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రై డే





**భిక్కనూరు,నవంబర్ 28 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఉప కేంద్రాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ ఆదేశాలతో, వైద్యాధికారి విద్య ఆధ్వర్యంలో ఫ్రైడే రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, నీరు నిల్వకుండా చూసుకోవాలని నీటి తొట్టెలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని ఎండిన తర్వాత మళ్లీ నీటిని విలువ చేసుకోవాలని, దోమలు పుట్టకుండా కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మలేరియా, డెంగ్యూ వ్యాధుల బారిన పడకుండా ఉంటామని సూచించారు. ఈ కార్యక్రమం ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షణలో సూపర్వైజర్లు రాజమణి, సువర్ణ మరియు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎన్నికల ర్యాలీలు నిర్వహించాలంటే

## అధికారుల అనుమతి తీసుకోవాలి

నిజామాబాద్ జిల్లాలో డిజేలు వాడకం పూర్తిగా నిషేధం




**నిజామాబాద్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి)** నిజామాబాదు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎవరైనా ర్యాలీ లు నిర్వహించాలి అనుకుంటే సంబందించిన రిటర్నింగ్ అధికారి లేదా పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం చట్టపరమైన చర్యలకు కారణమవుతుంది. కాబట్టి ప్రతి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు నిర్వహకులు నియమాలను పాటించి, ఎన్నికల ప్రక్రియ సవ్యంగా సాగేందుకు పోలీసు శాఖకు సహకరించాలని ప్రజలను కోరుతున్నాం.అదే విధంగా నిజామాబాద్ జిల్లా లో డి.జే లు వాడకం పూర్తిగా నిషేధించబడ్డాయి. శాంతి భద్రతలు, ప్రజాస్వామ్య వ్యవస్థ రక్షణలో అందరి భాగస్వామ్యం అత్యంత కీలకం అని నిజామాబాదు పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య తెలియజేశారు.

### డిప్లొమా ఫస్ట్ ఇయర్ ఎగ్జామినేషన్స్

## అండర్ సెక్షన్ 163 ఆఫ్ బిఎన్ఎస్ఎస్ అమలు

పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య వెల్లడి

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 28 (ప్రజాజ్యోతి)** డి ఈఎల్ ఈడి (డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్) ఫస్ట్ ఇయర్ ఎగ్జామినేషన్స్ డిసెంబర్–2025 కోసం జిల్లా లోని నిజామాబాదు సబ్ డివిజన్ పరిధి లోని పరీక్ష కేంద్రాల వద్ద తేది:01-12-2025 నుండి 06-12-2025 రోజు వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఎగ్జామినేషన్ కలదు. నిజామాబాదు జిల్లా సబ్ డివిజన్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ముందస్తుగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిషేధిత ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కావున నిజామాబాద్ సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ముందస్తు గా నిరోధించాలనే ఉద్దేశ్యంతో నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య అండర్ సెక్షన్ 163 ఆఫ్ బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని తెలియజేసారు. అండర్ సెక్షన్ 163 ఆఫ్ బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారంఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్ష కేంద్రాల వద్ద గుమికూడరాదు. నిషేదిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరుగవద్దు.పరీక్షా కేంద్రా%శ% పరిసర ప్రాంతాలలోని అన్ని జిరాక్స్ సెంటర్‌లను 1-12-2025 నుండి 6-12- 2025 వరకు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు మూసివేయాలి.పై నిషేధిత ఉత్తర్వులు 1-12-2025 నుండి 6-12-2025 వరకు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు అమలులో ఉంటుందన్నారు.

# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



**రామారెడ్డి నవంబర్ 28 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం అన్నారం గ్రామ పంచాయితి కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.2 వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని రామారెడ్డి మండలం అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగావ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉమా లత మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**రామారెడ్డి నవంబర్ 28 (ప్రజా జ్యోతి)** వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.శుక్రవారం రామారెడ్డి మండలం మొండి వీరన్న తాండాలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. రైతుల నుండి కొనుగోలు జరుగుతున్న వరి నమూనాలను స్వయంగా తనిఖీ చేసి మాయిశ్చర్ శాతం (తేమ స్థాయి) ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి మాయిశ్చర్ శాతం ప్రభుత్వ సాధారణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, తూకం, నాణ్యత పరీక్షల్లో పూర్తి పారదర్శకత పాటించాలని,రైతులకు ఇబ్బందులు రాకుండా అధికారులు మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రంలో బరువులు, తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు సరిగా పనిచేస్తున్నాయా అని పరిశీలించారు.కలెక్టర్ వెంట డిఆర్డిఓ సురేందర్, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, మండల ఏపీఎం, మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ , తాసిల్దార్ ఉమ లత, రవికాంత్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బీబీపేటలో రాష్ట్రీయ క్రిషి వికాస్ యోజన

– పథకంలో భాగంగా మట్టి సేకరణ చేయాలి – జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి నవంబర్ 28** బీబీపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రాష్ట్రీయ క్రిషి వికాస్ యోజన పథకంలో భాగంగా మండలంలో భూసారం తెలుసుకోవడానికి వివిధ రకాల మట్టిని సేకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రీయ క్రిష్ యోజన పథకం క్రింద మట్టి నమూనా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఇట్టి పథకంలో భాగంగా బీబీపేట మండలంలో 6125 మట్టి నమూనాలు సేకరించాలని విస్తరణ అధికారులకు సూచించారు. మండలంలో ఉన్న ప్రతి రైతు తమ భూమిలో ఉన్న మట్టిని తీసి తమ యొక్క విస్తరణ అధికారులకు అందించాలని సూచించారు. ప్రస్తుతం మట్టిలో ఉన్న పోషకాల శాతం తెలుసుకోవడం వల్ల మనం వాడే ఎరువుల మోతాదును సరి చేసుకుని నియంత్రించవచ్చని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఏ డి ఏ అధికారి అపర్ణ, ఎం ఏ ఓ అధికారి నరేంద్ర, ఏ ఈ ఓ లు రాఘవేంద్ర, సంతోష్, రాజేష్ మరియు మండల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు





**బాన్సువాడ, ఆర్ సి నవంబర్ 28 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వృద్ధి బాటలో శుభసూచనలు కనిపిస్తున్నాయి. బీ ఆర్ ఎస్ పార్టీ నుంచి కీలకమైన సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరి శక్తివంతమైన సందేశాన్నిచ్చారు. బీర్కూర్ మండలంలోని బైరాపూర్ గ్రామానికి చెందిన నాయకులు ౧ జోగు నర్సింలు, పందుల సుధాకర్, గుడికొండ సాయిలు, కొండు పండరి, తుకారాం, కమ్మరి బాబు, దుర్గయ్య, హన్మండ్లు, కొండ్ర రాములు, పోతురాజు రాజు, నిరుడి రాజు, లస్మాపురం దశరథ్‌లు ౧ బాన్సువాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ డీసీసీబీ చైర్మన్, రాష్ట్ర నాయకులు శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా ధరించి పార్టీకి లోకి అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి కొత్తగా చేరిన నాయకులను ఆహ్వానిస్తూ పార్టీ తరఫున హార్దిక స్వాగతం పలికారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తమను ఆకర్షించిందని, ప్రజలకు చేరువగా ఉంటూ సేవ చేయాలనే లక్ష్యంతోనే పార్టీ మార్పు చేసినట్టు కొత్తగా చేరిన నాయకులు వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కట్టుబడి పనిచేస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

– నామాల శంకర్ అభ్యర్థి



**రామారెడ్డి నవంబర్ 28 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ రెండవ రోజు శుక్రవారం రామారెడ్డి యువకుడు నామాల శంకర్ నామినేషన్ సెట్ వేయడం జరిగింది. తను మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా ఒకసారి అవకాశాలు ఇవ్వండి నన్ను గెలిపించండి అన్ని విధాలుగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటాను రాజకీయంగా, ఆర్థికంగా, సమాజ సేవకు, ముందుండే వ్యక్తిగా సేవ చేయడానికి ఈ యొక్క అవకాశాన్ని నిస్వార్థంగా రామారెడ్డి గ్రామ ప్రజలకు అక్కలకు అన్నలకు తమ్ముళ్లకు చెల్లెళ్లకు ముఖ్యంగా యువతకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండి రామారెడ్డి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు రాత్రి పగలు తేడా లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఒక్కసారి ఆలోచించండి ఒక్క సారి అవకాశం ఆదరించండి. అభివృద్ధి చేసి చూపెడతా ఆశతో ఉన్న వాడికి అధికారం ఇస్తే దోచుకుంటాడు దయచేసి ఒక్క అవకాశం ఇచ్చి మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను ఆశీర్వదించ వలసిందిగా కోరారు. ఆశయంతో ఉన్నవాడికి అధికారమిస్తే అభివృద్ధి చూపెడతను అని భారీ ఎత్తున జన సందోహంతో కాలభైరవ స్వామి నుండి భారీ ఎత్తున అభిమానులు, ప్రజలు, మిత్రులు, కలిసికట్టుగా మొదటి సెట్ నామినేషన్ వేయడం జరిగింది.

### సామాజిక చీకట్లను

## చీల్చిన తొలి తత్వవేత్త జ్యోతిరావు పూలే

– సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ నర్సయ్య









**నిజామాబాదు రూరల్:నవంబర్,28 (ప్రజా జోతి)** ా మాజిక చీకట్లను చీల్చుకుని వెలుగుతీరాల వైపు భారత సమాజాన్ని నడిపించిన మహనీయుడు, కులవ్యవస్థను శాస్త్రీయంగా విశ్లేషించి దాని అమానుషతను బహిర్గతం చేసిన భారత తొలి సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే అని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య పేర్కొన్నారు. సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించనైనది. మొదటగా పూలే చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించడమైనది. తదనంతరం నర్సయ్య మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించిన పూలే, సమాజంలోని అన్యాయాలను ఎదిరించడానికి విద్యనే ఆయుధంగా ఎంచుకొని, అస్పృశ్యత, మహిళలపై వివక్ష, అణగారిన ప్రజలకు విద్య ద్వారా వెలుగు చూపిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. పూలే%-%సావిత్రీబాయి దంపతులు ప్రారంభించిన బాలికా విద్యోద్యమం భారత విద్యా చరిత్రలోనే అతిపెద్ద సామాజిక పునర్నిర్మాణ ఉద్యమమని నర్సయ్య గుర్తుచేశారు. “మహిళా విద్య, స్వీయ గౌరవం, శిక్షణ ౧ ఇవన్నీ పూలే ఇచ్చిన శాశ్వత విలువలు.”పూలే ఆలోచనలు దేశానికే కాదు, ప్రపంచానికీ సమానత్వానికి మార్గదర్శకాలని” అన్నారు.“సమానత్వం, మానవత్వం, వివక్ష రహిత సమాజ నిర్మాణమే పూలే లక్ష్యం. వ్యక్తి ఎదగడానికి విద్యే ప్రధాన బలం అని ఆయన నమ్మకం నేటికీ మార్గదర్శకమే,” అని మానవీయ విలువలను మన విద్యా వ్యవస్థలో, కుటుంబాల్లో, ప్రజా జీవితంలో రోజువారీగా అనుసరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కోసం నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, సామాజిక అవగాహన క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

### శ్రీ జగదాంబ దేవి

## సేవాలాల్ మహారాజ్ 13 వ వార్షికోత్సవం



**ఇందల్వాయి, నవంబర్ 28,( ప్రజా జ్యోతి న్యూస్ ):** శ్రీ జగదాంబ దేవి సేవాలాల్ మహారాజ్ 13వ వార్షికోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని దేవి గాడ్ దేవి తాండ, ( గన్నారం ), గ్రామంలో రాజ శ్యామల సహిత చండీయాగం లో భాగంగా వేద పండితులు శ్రీ కందాలై రాజగోపాలచార్యులు గారి ఆధ్వర్యంలో ఆలయ వ్యవస్థాపకులు శివరాం మహారాజ్ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్రయోదశావాసిక బ్రహ్మోత్సవాలు రాజా శ్యామల సహిత చండీయాగం 13వ వార్షికోత్సవంలో భాగంగా ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ బంజారా ఎంపీ సీతారాం నాయక్, పురోహితులు పిట్ల కృష్ణ మహారాజ్ లు రాజశ్యామల చండీయాగంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఠాధిపతి పిట్ల కృష్ణ మారాజు మాట్లాడుతూ బంజారాలందరూ శాంతి మార్గంలో నడవాలని బంజరుల ఆరాధ్య దైవం సంతు సేవలాల్ మహారాజ్ అని అన్నారు. బంజారా పూర్వ వైభవం ఏంటి అని ఒక్కసారి ఆలోచించినట్లయితే ఆవులను కాపాడుతున్న ధర్మం మనదని ఆవు ఎండిన గడ్డి తిన్న మంచి పాలన ఇస్తుందని మనం మాత్రం చెడు అలవాట్లకు చెడు మార్గాలను ఎంచుకుంటున్నామని ఆనాడు సంతు సేవలాల్ మహారాజ్ మంచి వారితో స్నేహం చేయాలని చెప్పిన మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు. బంజరులందరూ మంచి మార్గంలో దైవ సన్నిధిలో నడవాలని సూచించారు. రాగ శ్యామల యాగం అంటే రాజులు గాని మహాత్ములు గాని చేసినప్పుడు చూసామని ఈ రాజేష్ శ్యామల యాగం ఎవరి కోసం లోక కళ్యాణార్థం కోసం లోకయితం కోసం ఈ యాగం నిర్వహిస్తారని అన్నారు. ఆనాడు నిజాంబాద్ జిల్లాలో బంజారాల ఆరాధ్య దైవమైన సంతు సేవలల్ మహారాజ్ మొత్తం మీద ఆరుగుళ్ళు ఉంటే ఇప్పుడు 280 గుళ్లను నిర్మించినట్లు ఆయన అన్నారు. మిగతా తండాలో ఎక్కడైతే లేహా ప్రతి తాండాలో జగదాంబ సేవలాల్ మహారాజ్ గుళ్ళు నిర్మించుకొని దైవ భక్తిలో ప్రతి ఒక్కరూ పునీతులు కావాలని ఆయన అన్నారు. ఈ మహాశక్తివంతమైన రాజా శ్యామల యాగం ఫలితం యావత్ బంజారా కుటుంబాలకు ఉ ంటుందని ఆయన సూచించారు. రాజులతోపాటు సామాన్యులను అనుగ్రహించే అమ్మవారు రాజశ్యామల అని తెలిపారు. మన దర్గా హెూమాలు అన్నిచోట్ల జరుగుతాయని రాజా శ్యామల యాగం విశిష్టమైనదని యాగ ప్రాధాన్యత గురించి వాటి విశిష్ట గురించి బంజరులు తెలుసుకోవాలని ఈ యాగం మూడు రోజులపాటు నిర్వహించిన శ్రీ రామరావు మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ శివరాం మహారాజును అభినందించారు. బంజరులందరూ ప్రతి ఒక్కరూ దైవ సన్నిధిలో నడవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బాధ్య నాయక్ రాథోడ్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, జిల్లా సదర్ రాజు నాయక్, మాజీ ఎంపీపీ రమేష్ నాయక్ , మహారాజులు బోజు మహారాజ్, ప్రేమ్ సింగ్ మహారాజ్, జ్ఞానేశ్వర నంద తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ బిజెపి

## నేతలు భారీగా కాంగ్రెస్‌లో చేరికలు

– చీమన్‌పల్లిలో రాజకీయ హిట్



**నిజామాబాద్ రూరల్: నవంబర్,28 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం చీమన్ పల్లి గ్రామంలో రాజకీయ వేడి పెరిగింది. బిఆర్ఎస్, బిజెపి కీలక నాయకులతో సహా 50 మంది ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామ రాజకీయాల్లో కొత్త సందేశం ఇచ్చారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కండువా కప్పి వారిని ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. “కాంగ్రెస్ పేదల పార్టీ. అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, నాయకులు మా వైపు ఆకర్షితులవుతున్నారు” అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ కార్డు, ఉచిత సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు బీమా, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలే కాంగ్రెస్ బలోపేతానికి కారణమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు కమిషన్ల రాజకీయాలు చేసి ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే, రాబోయే చీమన్‌పల్లి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏనుగు రాజేందర్ నేతృత్వంలో క్యాతం జలంధర్ రెడ్డి, ఏలేటి బాపురెడ్డి, కాటిపల్లి నడిపి గంగారెడ్డి, మాలవత్ లింబాద్రి, మాలవత్ భూపతి, బంతిలాల్, స్వరాజి, మాలవత్ మదన్‌లాల్, ముఖ్కి తిరుపతి, నాగపురం మహేందర్, సాయిలు, మల్లేష్, ఏనుగు రాజారెడ్డి, గొల్లెం నరసయ్య, శేఖర్ తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, రామచందర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి గొల్ల ఎర్రన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి తదితరులు పాల్గొన్నారు.

# అంకిరెడ్డిపల్లి పంచాయతీ సెక్రటరీ సస్పెండ్

కొండపాక నవంబరు 28 (ప్రజా జ్యోతి ):- నిధుల దుర్వినియోగం, విధుల నిర్వహణలో విధానపరమైన లోపాలు ఉండడంతో కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామి నాథ్ రెడ్డి ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్టు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు . పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని గ్రామంలోని పలువురు అధికారులకు ఫిర్యాదు చేయగా గజ్వేల్ డివిజన్ పంచాయతీ అధికారి విచారణ చేపట్టారు. విచారణ అనంతరం నివేదిక ఆధారంగా విధుల నిర్వహణలో విధానపరమైన లోపాలు అభ్యంతరమైన ఖర్చులు ఉన్నాయని పేర్కొంటూ ఉత్తర్వులు నమోదు చేశారు. పంచాయతీ కార్యదర్శి సమర్పించిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో అధికారుల విచారణ ఆధారంగా నిబంధనల ప్రకారం ఆయనను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చినట్టు ఎంపీడీవో పేర్కొన్నారు.

# విద్యా ప్రమాణాలు పాటించాలి

- పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి
- మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి - ఎల్లంకి శ్రీనివాసరెడ్డి జిల్లా విద్యాధికారి సిద్ధిపేట





నంగునూరు,నవంబర్ 28(ప్రజా జ్యోతి):- విద్యా ప్రమాణాలు పాటించడంతో పాటు ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని సిద్ధిపేట జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి ప్రధానోపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం నాడు నంగునూరు మండలంలోని కొండంరాజు పల్లి ప్రాథమిక పాఠశాల, గట్లమల్యాలలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు అన్ని సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరిలో నిర్వహించే పరక్ పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ను మెనూ ప్రకారం అందించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించని వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. ఆయా పాఠశాలల్లో పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు.

# కమ్ముకున్న మంచు దుప్పటి

- వాహనాల రాకపోకలకు ఇబ్బందులు - చలి పులితో వణుకుతున్న గ్రామాల ప్రజలు




రాయపోల్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి):-చలిపులితో గ్రామాలు వణికి పోతున్నాయి. దీనికి తోడు తెల్లవారుజాము నుంచి పొగ మంచు కమ్మేయడంతో వాహనాల రాకపోగాలకు ఇబ్బందిగా మారింది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో శుక్రవారం ఉదయం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు పొగ మంచు కమ్మి వేయడంతో వాహనదారులు లైట్లు వేసుకొని ముందుకు సాగారు. దట్టమైన పొగ మనసు ఏర్పడడంతో రోడ్డుపై వాహనాలకు ఎంతో ఇబ్బందిగా మారింది. రోడ్డుపై వ్యవసాయ భూముల వద్దకు రైతులు వెళ్లాలంటే పొగ మంచుకు భయపడిపోయారు. రాయపోల్ మండల కేంద్రం నుంచి దౌల్తాబాద్ వరకు పొగ మంచు రావడంతో వాహనాలు ఎదురెదురు కనిపించకుండా పోయాయి. ఉదయం 5 గంటలకు రాయపోల్ నుంచి తిమ్మక్కపల్లి వరకు చాలామంది యువకులు మార్నింగ్ వాకింగ్ చేస్తుంటారు. అయితే పొగ మంచు వల్ల మార్నింగ్ వాకర్స్ కు కూడా ఇబ్బందిగా మారింది. వారు సెల్ ఫోన్ లైట్ ద్వారా మార్నింగ్ వాకింగ్ చేయడం కనిపించింది. పొగ మంచుతోపాటు చలి విపరీతంగా పెరగడంతో గ్రామాల్లో వృద్ధులు ప్రజలు చలితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చలి మంటలు కాపు కొని ఉపశమనం పొందుతున్నారు. రెండు మూడు రోజుల నుంచి చలి తీవ్రత ఎక్కువ కావడంతో సాయంత్రం వేళలో వీధులన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. శుక్రవారం ఏర్పడిన పొగ మంచు వలన వాహనాదారులు. రైతులు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.

### పదవ తరగతి ప్రత్యేక తరగతులను పర్యవేక్షించిన

# మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు



దౌల్తాబాద్ , నవంబర్ 28: ( ప్రజా జ్యోతి ) పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించిన మండల విద్యాధికారి గజ్జల కనకరాజ్ .శుక్రవారం మండల పరిధిలోని దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులను పర్యవేక్షించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతుండడంతో విద్యార్థులు బాగా చదవాలని ప్రతి విద్యార్థికి ఇది తొలిమెట్టు అని అన్నారు. విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని 10/10 మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీధర్, యాదగిరి లు పాల్గొన్నారు.

# వరికోయ్యలను కాల్చవద్దు

- మండల వ్యవసాయ అధికారి వసంతరావు

గజ్వేల్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి): వరి కొయ్యలను కాల్చితే పర్యావరణానికి తీవ్రం ఉప్పు వాటిల్లుతుందని మండల వ్యవసాయ అధికారి వసంతరావు అన్నారు. వట్టిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. వరి కోయలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. దిగుబడి తగ్గిపోతుంది. పంటలకు అవసరమయ్యే పోషకాలు దెబ్బతింటాయి అని మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పొలాల్లో ఉండే అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయని అన్నారు. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కల్లాల దగ్గరే ఉంటే ధాన్యం కాలిపోయే ప్రమాదం ఉందని అన్నారు. భూమిలో కలియ దున్నితేఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.వరి కొయ్యలు నేలలో కలియదుండటం వల్ల సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు ఐదు నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.దూకి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మునిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుందని, ఎకరాకు దాదాపు టన్ను ఎరువు తయారవుతుందన్నారు. మొక్కలకు రెండు శాతం నత్రజని నాలుగు శాతం పాస్పరస్ అవసరం అందుతుందని, వీటితోపాటు జింకు, మ్యాంగనీస్, ఇనుము మరియు క్యాల్షియం లాంటి సూక్ష్మధాతువులు అంది పంటకు మేలు చేకూరుస్తాయన్నారు. అలాగే భూమి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. కొయ్యకాళ్లను భూమిలో కలయదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరతాయని పొలం దున్నే పది రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్పేట్ చల్లాలి. దీనితో భూమి దెబ్బతినడం నుంచి తప్పించడం కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాలు స్థాయిని పెంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి కృష్ణమూర్తి, వడ్ల కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు షాదుల్లా మరియు రైతులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్ - 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలి




తొగుట నవంబర్ 28,(ప్రజాజ్యోతి): మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్ కొనియాడారు. శుక్రవారం తొగుట మండల కేంద్రంలో బిసి, ఎస్సి, ఎస్టి జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి ని ఘనంగా జరుపుకొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్సి, ఎస్టి అణగారిన వర్గాల కొరకు జ్యోతి రావు పూలే ఎంతో కృషి చేశారని, ఆ మహాత్ముని విగ్రహానికి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా జేఏసీ నాయకుల సమక్షంలో భూమి పూజ చేయడం జరిగిందన్నారు. గత నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి జీవో ఇవ్వడం జరిగిందని, దాని ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించి నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగిందనీ, అట్టి నోటిఫికేషన్ ను కొంతమంది నాయకులు కోర్టుకు నిలిపి వేశారని విమర్శించారు. వచ్చే మూడు నెలల లోపు నిర్వహించకపోతే స్థానిక సంస్థలకు సంబంధించిన నిధులు వెనుకకు మళ్ళీ పోతాయని ఎలక్షన్ కమిషన్ ను కేంద్ర ప్రభుత్వం హెచ్చరించగా అందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పాత రిజర్వేషన్ ప్రకారం రిజర్వేషన్లకు కట్టుబడి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ఆ నోటిఫికేషన్ సైతం రొటేషన్ పద్ధతి కాకుండా ఇష్టారాజ్యంగా రిజర్వేషన్లు ప్రకటించారన్నారు. తొలి విడత ఎన్నికల్లో ఆ నోటిఫికేషన్ ప్రకారంగా నామినేషన్లు వేయడం జరుగుతున్నదనీ, వెంటనే ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేసి గతంలో ప్రకటించిన ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రభుత్వం మెడలువంచి రిజర్వేషన్ సాధించి తీరుతామని ఏకకంఠంతో ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కే. నవీన్ గౌడ్ మాట్లాడుతూ తొగుట మండల కేంద్రంలో మూడు పర్యాయాలు కూడా జనరల్ సీటు కేటాయించడం బీసీలను అణగదొక్కడమే అని విమర్శించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం మాట్లాడుతూ ఎక్కువ జనాభా కలిగిన బీసీలను రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా అడ్డుకున్నారని విమర్శించారు. అనంతరం తొగుట మండల రిజర్వేషన్ పై ఎమ్మార్వో, ఎంపీడీవో లకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అక్కారం సత్తయ్య, సిరిగొని గోవర్ధన్, సుతారి రమేష్, కురుమ యాదగిరి, కంకణాల నరసింహులు, కుంభాల శ్రీనివాసులు, కడారి నరేందర్, కొంగరి నర్సింలు, రణం భాస్కర్ గౌడ్, వేల్పుల సామి ముదిరాజ్, దోమల కొమురయ్య, దేవరాజ్ నవీన్, బాలరాజ్, ప్రసాద్, మంగ యాదగిరి, బాలమల్లు, నరిశెట్టి మల్లేశం, చిప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు..పోరు.. గ్రామాల్లో మొదలైన ఓట్ల పండగ

- అమలులోకి ఎన్నికల కోడ్ - రేపటి నుండి నామినేషన్ల స్వీకరణ - ఓటు వేయనున్న 39269 మంది ఓటర్లు

చిన్నకోడూరు,నవంబర్28,(ప్రజా జ్యోతి):- గ్రామాలలో సర్పంచు ఓట్ల పండుగ సందడి మొదలైంది.స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడంతో పంచాయతీ ఎన్నికలకు ముహూర్తం ఖరారైంది.ఎన్నికల వేళ ఎక్కడ ఏ నలుగురు కలిసినా ఎన్నికలపై,పోటీ చేసే అభ్యర్థులపై చర్చ జోరుగా సాగుతుంది. ఏ గ్రామంలో ఎవరు పోటీ చేస్తున్నారు కులాల వారిగా ఎవరికివారి బలాబలాలు వంటి చర్చలు సాగుతున్నాయి.మండలానికి సంబంధించి రెండవ విడత పోలింగ్ జరగనుండగా రేపటి నుండి నామినేషన్లను స్వీకరించి డిసెంబర్ 14 వ తేదిన ఎన్నికలు జరిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**రేపటి నుండి నామినేషన్లు..**

మండలంలోని28 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఆదివారం నుండి నామినేషన్లను స్వీకరించనున్నారు. డిసెంబర్ 02వ తేదీ సాయంత్రం వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. డిసెంబర్ 03వ తేదీ సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల పరిశీలన చేస్తారు. 06 వ తేదీ మధ్యాహ్నం 03 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నారు. 14వ తేదీ ఆదివారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు.అదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు మొదలు పెట్టి సాయంత్రం విజేతలను ప్రకటిస్తారు.

**39268 మంది ఓటర్లు..**

మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో మొత్తంగా 39268 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.అందులో భాగంగానే 256 పోలింగు స్టేషన్లలో 19196 మంది పురుషులు ఉండగా 20072 మంది మహిళలు ఓటు వేయనున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో పార్టీల బలాబలాలు అంచనా వేసుకొని ఎవరికి వారు గెలుపు అవకాశాలపై లెక్కలు వేసుకుంటున్నారు. మొన్న మొన్న ప్రకటించిన రిజర్వేషన్లకు, తాజాగా ప్రకటించిన రిజర్వేషన్లకు తేడా రావటంతో పోటీ చేయాలనుకున్న వారి ఆశలు అడియాశలు అయ్యాయి.

**మండలంలోని గ్రామాల వారిగా రిజర్వేషన్లు..**

అల్లిపూర్.. (ఎస్సీ మహిళా) అనంతసాగర్.. (బీసీ జనరల్) చంద్లాపూర్.. (జనరల్) చెలకలపల్లి.. (జనరల్) చర్ల అంకిరెడ్డి పల్లి.. (ఎస్సీ జనరల్) చిన్నకోడూరు.. (బీసీ జనరల్) చౌడారం.. (జనరల్) గంగాపూర్ (జనరల్ మహిళా) గోనేపల్లి.. (జనరల్) ఇబ్రహీం నగర్.. (జనరల్ మహిళా) కమ్మర్లపల్లి.. (బీసీ మహిళా) కస్తూరిపల్లి.. (ఎస్సీ జనరల్) కిష్టాపూర్.. (జనరల్) మాచాపూర్.. (జనరల్ మహిళా) మైలారం.. (ఎస్సీ మహిళా) మల్లారం. (ఎస్సీ మహిళా) మేడిపల్లి.. (బీసీ జనరల్) మెట్టుపల్లి.. (జనరల్) ఓబులాపూర్.. (జనరల్ మహిళా) పెద్దకోడూరు.. (జనరల్ మహిళా) రామంచ.. (ఎస్సీ జనరల్) రాములపల్లి.. (బీసీ మహిళా) రంగాయపల్లి.. (జనరల్ మహిళా) శంకరాయకుంట.. (బీసీ జనరల్) సికింద్లాపూర్.. (జనరల్ మహిళా) విఠలాపూర్.. (బీసీ మహిళా) ఎల్లాయిపల్లి.. (బీసీ జనరల్) ఎల్లమ్మజాలు.. (బీసీ మహిళా)

# మన ఊరిని మార్చేది మన ఓటే

- పదవులు కోసం పరుగులు కాదు - ప్రజల కోసం పనులు చేసే నాయకుడే మన ఎంపిక కావాలి
- వ్యక్తిగత లాభం కాదు, ప్రజల మేలు చూసే నాయకులను ఎన్నుకుందాం



వెల్దుర్తి ప్రజా జ్యోతి నవంబర్ 28 గ్రామీణాభివృద్ధిలో సర్పంచ్ పాత్ర అత్యంత ముఖ్యమైనది. గ్రామ ప్రజల సమస్యలు గ్రహించి వాటికి పరిష్కారం చూపే నాయకుడిగా, గ్రామానికి దిశానిర్దేశం చేసే వ్యక్తిగా సర్పంచ్ నిలుస్తారు. అందుకే సర్పంచ్ అభ్యర్థిలో ఉన్నతమైన గుణాలు, సామర్థ్యం, సేవా భావం తప్పనిసరి. సర్పంచ్ అభ్యర్థికి ఉండవలసిన ముఖ్య లక్షణాలు–ప్రజల కోసం నిజమైన సేవా మనసు, లాభం, నష్టం అనుకోకుండా ఎప్పుడూ గ్రామ ప్రయోజనాల కోసం పనిచేయాలనే భావన,సామాన్య ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ముందుండి చేయూత ఇవ్వడం,కులం, పార్టీ, ధనిక%–%పేద అనే తేడా లేకుండా అందరికీ సమానంగా సేవ చేయడం, నిర్ణయాల్లో పారదర్శకత, న్యాయం పాటించడం,గ్రామ పెద్దలు, యువత, మహిళలతో కలిసి పని చేసే సామర్థ్యం,టీమ్‌ను నడిపించే శక్తి. స్థానిక సంస్థల నాయకుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి. పంచాయతీ భవనంలో, మున్సిపాలిటీలో, వార్డు ప్రాంతంలో క్రమం తప్పకుండా ప్రజలను కలవాలి. ప్రజలు అభ్యర్థిని ఎంచుకునేటప్పుడు అతడు సమస్యలను పరిష్కరించే సత్తా ఉందా?,పరస్పర శ్రద్ధతో వినే స్వభావం ఉందా?,అభివృద్ధి పట్ల నిబద్ధత ఉందా?,అనే అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే నాయకులనే ఎంపిక చేద్దాం. మన ఊరిని మార్చేది మన ఓటే %-% బాధ్యతగల నాయకులను ఎన్నుకుందాం.లోకల్ బాడీ ఎన్నికల్లో నిజాయితీతో సేవ చేసే నాయకులే మన ఎంపిక.ప్రజా సమస్యలు పరిష్కరించే సామర్థ్యం ఉన్నవారికి ఓట్లు వేయాలి.గ్రామం,పట్టణం అభివృద్ధికి కట్టుబడి పనిచేసే నాయకులకే అవకాశం ఇవ్వండి.వ్యక్తిగత లాభం కాదు, ప్రజల మేలు చూసే నాయకులను ఎన్నుకుందాం. "మాటలు కాదు%"% కర్తవ్యంతో నిలిచే నాయకులే కాలానికి అవసరం" ప్రజల అంచనాలకు తగినట్టు పనిచేసే నాయకులే నిజమైన ప్రజానాయకులు. వాగ్దానాల రాజకీయాలకు ముగింపు. వాగ్దానం కాదు పనులు చేసే నాయకులు అవసరం. "కోతుల, కుక్కల బెడద తీర్చని వారికి సర్పంచ్ ఎన్నికల్లో స్థానం లేదన్న గ్రామ ప్రజలు" గ్రామంలో పెరుగుతున్న కోతులు, కుక్కలు బెడద కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రోజువారీ జీవన విధానాన్ని దెబ్బతీస్తున్న ఈ సమస్యను ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. పంటలను నాశనం చేస్తూ, గృహాల వరకు చేరి ఆస్తిని ధ్వంసం చేస్తున్న కోతుల ప్రవర్తనతో రైతులు, మహిళలు, వృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.కోతుల భయం వల్ల పిల్లలు కూడా బయట ఆడుకోలేని పరిస్థితి. ఈ సమస్య మొదలుగా పరిష్కరించే అభ్యర్థి ఎవరైతే ఉన్నారో అతడికే మేం మద్దతు ఇస్తాం అని అన్నారు.ఈ నేపథ్యంలో రాబోయే సర్పంచ్ ఎన్నికలపై గ్రామ ప్రజలు పటిష్టమైన హెచ్చరిక జారీ చేశారు. తమ సమస్యలను సీరియస్‌గా తీసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకునే అభ్యర్థులకే ఓటు వేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చి ఆశీర్వాదాలు తీసుకునే నాయకులు కాదు%"% గ్రామ సమస్యల్ని నిజంగా అర్థం చేసుకొని తీర్చే నాయకుడినే మేము కోరుకుంటున్నాం. కోతుల బెడదను తగ్గించే హామీ ఇస్తేనే ఓటు. లేకపోతే ఎవరికీ స్థానం లేదు అని గ్రామ ప్రజలు తేల్చిచెప్పారు.

# ఇసుక వినియోగం నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకపై కట్టుదిట్టమైన నియంత్రణ - వెల్దుర్తి ఎమ్మార్వో శ్రీనివాస్



వెల్దుర్తి ప్రజాజ్యోతి నవంబర్ 28 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో పారదర్శకత, నిబంధనల అమలు, అక్రమ రవాణా నియంత్రణ కోసం ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ మెదక్ ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించాలని వెల్దుర్తి ఎమ్మార్వో శ్రీనివాస్ అధికారుల ద్వారా సూచనలు జారీ అయ్యాయి. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇసుక నిల్వ పాయింట్ల నుండి మాత్రమే ఇసుకను వినియోగించాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఇసుకను ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల మధ్యలోనే ఇసుక రవాణా, వినియోగం జరగాలని, అదీ కూడా సోమవారం నుండి శుక్రవారం వరకు మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు. ఈ సమయాల వెలుపల ఎట్టి పరిస్థితుల్లోనూ రవాణా లేదా వినియోగం చేయరాదని హెచ్చరిక జారీ చేశారు. ఇసుక వినియోగానికి ముందు ఎమ్మార్వో అనుమతి తప్పనిసరి అని అధికారులు తెలిపారు. ప్రభుత్వం విధించిన నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడమని స్పష్టం చేశారు.అనుమతి లేకుండా ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లను సీజ్ చేసి, తదుపరి చర్యల కోసం ఏడి మైన్స్ %&% జియాలజీ డిపార్ట్మెంట్, మెదక్ కు పంపే విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు సరైన విధంగా లబ్ధిదారులకు చేరాలన్నదే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని ఎమ్మార్వో పేర్కొన్నారు.

# సంగెం కలాన్‌లో ఇద్దరు అభ్యర్థుల నామినేషన్

### – అభ్యర్థులకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**తాండూరు నవంబర్ 28 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా కామిని అంబికా, మీనాక్షి లు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సంగెం కలాన్ సర్పంచ్ స్థానంతో పాటు వార్డు సభ్యుల స్థానాలు కూడ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ అన్నివేళల అండగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలే మాకు అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండ్ర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రత్నాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రాజేందర్ రెడ్డి,సునీల్, కామిని శ్రీనివాస్, డి సునీల్ కుమార్, బి శ్రీనివాస్ రెడ్డి, కె సంజీవ రెడ్డి, రమేష్, వడ్డె ప్రవీణ్,తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ జన్మదిన వేడుకలు



**పరిగి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పరిగి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి ఆశీర్వచనలు అందించారు. అదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే టిఆర్ఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.

# కులాల కుళ్ళును కూకటి వేళ్ళతోపెకిలించిన మహాత్మ జ్యోతిబాపూలే

### – హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్
### – కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** కులాల కుళ్ళును కూకటి వేళ్ళతో సహా పెకిలించి సమసమాజ స్థాపనకు పునాదులు వేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ అన్నారు.శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే 135వ వర్ధంతి కార్యక్రమాలను విగ్రహావిష్కరణ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు పారంద స్వామి, విగ్రహావిష్కరణ కమిటీ చైర్మన్ ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజ్ గౌడ్,కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విచ్చేసి,పారందస్వామి ఎర్ర రవీందర్ లతో కలసి వారి జంట విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంటరానితనాన్ని రూపుమాపాలంటే ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరు విద్యావంతులుగా ఉండవలసిన అవసరం ఉందని స్త్రీ పురుషులు విద్యావంతులైతే సమాజం అభివృద్ధి చెందుతుందని వారన్నారు,వాళ్ల యొక్క జయంతులు వర్ధంతిలు జరుపుకుంటే సరిపోదని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.అనంతరం స్వామి మాట్లాడుతూగోవిందు చిన్నబ్బాయి పుణ్య దంపతులకు రెండో సంతానంగా పూణేలో జన్మించిన మహాత్మ జ్యోతిబాపూలే చిన్ననాటి నుండి అనేక అవమానాలు జరుగుతుంటే ఆ దిశగా ఉద్యమించారన్నారు.అనంతరం ఎర్ర రవి మాట్లాడుతూ 1842 సంవత్సరంలో మొట్టమొదటి పాఠశాలను స్త్రీల కోసం స్థాపించారన్నారు.స్త్రీలకు విద్యను అందించడానికి తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు విద్యను నేర్పించి తన భార్య ద్వారా స్త్రీలకు విద్యనందించిన విద్యా ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి,హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి,చెన్న గౌని శ్రీధర్ గౌడ్,విగ్రహావిష్కరణ కమిటీ వైస్ చైర్మన్ సుక్క బాబాయాదవ్,బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఎత్తరి భీంరాజు,రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు పందికోటి ఎల్లయ్య,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బండారి భాస్కర్,భాస్కర్ సాగర్,గౌరిగి ప్రదీప్, గడ్డంబాలు,గంగని శ్రీనివాస్, శక్తి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పా జంక్షన్-మన్నెగూడ రహదారి అభివృద్ధి వేగవంతం

### పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి





**పరిగి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు వేగంగా సాగుతున్న నేపథ్యంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గురువారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. సంబంధిత ఇంజనీరింగ్ విభాగం, జాతీయ రహదారి అధికారులు, స్థానిక సిబ్బందితో కలిసి రోడ్డు పనుల పురోగతిని సమీక్షించారు. ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ, "ఈ రహదారి నిర్మాణంపై పర్యావరణ ప్రేమికులు గ్రీన్ ట్రిబ్యునల్‌లో వేసిన కేసును విరమింప చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా జోక్యం చేసుకున్నారని, ఈ ప్రాజెక్ట్ వేగంగా ముందుకు సాగేందుకు ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయం, దీనికి నేను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. అదేవిధంగా, "ప్రస్తుతం నాలుగు బ్యాచ్‌లుగా పనులను విభజించి నిరంతరాయంగా రహదారి నిర్మాణం కొనసాగుతోంది. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వాటిని వ్యక్తిగతంగా పరిష్కరిస్తూ పనులు వేగవంతం చేస్తున్నట్లు, ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఈ నిర్మాణం ఏడాది కంటే ఎక్కువ సమయం పట్టొచ్చని భావించినా, ఇప్పుడు ఏడాదిలోనే పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని వివరించారు. "నా ప్రయత్నాల ఫలంగా రోడ్డు అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతుండటం ఎంతో సంతోషంగా ఉంది" అని ఎమ్మెల్యే టిఆర్ఆర్ తెలిపారు.

# నేటి తరానికి దిశానిర్దేశం చేసిన పూలే దంపతులు

### – మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిలో పాల్గొని పూలమాలలు అర్పించిన నాయకులు



**పరిగి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని పరిగి పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే–సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద పట్టణ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం, విద్యా సమానత్వం కోసం జీవితాన్ని అంకితమిచ్చిన మహానుభావులను స్మరించుకుంటూ స్థానిక నాయకులు పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ భాస్కర్, బీసీ సంఘాల నాయకులు ముకుంద నాగేశ్వర్, మాజీ కౌన్సిలర్లు తాహెర్ అలీ, జాక్ రవికుమార్, కృష్ణ, వార్ల రవి, మౌలానా, ముకుంద శేఖర్, సీనియర్ నాయకులు ఆకారపు రాజు, బషీర్, సవ్య నాయక్, మీది గడ్డ శ్రీనివాస్, గౌస్, రాకేష్, వెంకటేష్, దుంపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పూలే దంపతుల ఆలోచనలు నేటి తరానికి దిశానిర్దేశకమని, సమాజ పురోగతికి వారి సిద్ధాంతాలు మార్గదర్శం కావాలని తెలిపారు

# పెళ్లికూతురికి పుస్తే మెట్టాలు అందజేత



**యాలాల్ నవంబర్ 28 ప్రజాజ్యోతి :** అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని యాలాల మండలం హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. హాజీపూర్ గ్రామానికి చెందిన కొండయ్య పల్లి దేవమ్మ మనమరాలు పెళ్లి ఆదివారం జరగనుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ వారి మనుమరాలకు శుక్రవారం అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని చెప్పారు ప్రజాసేవ ముఖ్యంగా భావించి చిన్న చిన్న ప్రజా కార్యక్రమాలు చేపట్టడం తన వంతుగా భావిస్తున్నానని అన్నారు ఇప్పటికి పలుమార్లు గ్రామంలో పెళ్లి జరగబోయే వారి కుటుంబాలకు పుష్య, మెట్యాలు అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా శ్రీనివాస్ చెప్పారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చెన్నారం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ పౌర క్రీడోత్సవం



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 28(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సెయింట్ జ్యూడ్స్ హై స్కూల్‌లో జిల్లా స్థాయి పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ స్కూళ్ల స్పోర్ట్స్ మీట్ ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న 27 పాఠశాలల నుంచి 867 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. ఫుట్బాల్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్‌తో పాటు లాంగ్ జంప్, షాట్‌పుట్, 100మీ. పరుగుపోటీలు నిర్వహిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో డిఇఒ రేణుక దేవి, అధికారులు, పీడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు స్ఫూర్తి ప్రదాతలు

### – జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి





**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 28(ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం (డిసెంబర్ 3) సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ దివ్యాం గులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని అన్నారు. జూనియర్, సీనియర్ విభాగాలుగా విభజించి అం ధులు, బధిరులు, శారీరక దివ్యాంగులు, బుద్ధి మాంద్యులు వంటి వర్గాల వారికి రన్నింగ్, షాట్‌పుట్, చెస్, క్యారం, జావెలిన్ త్రో వంటి క్రీడలను నిర్వహించారు. దివ్యాంగులు ప్రతికూల తలను అధిగమించి సాధిస్తున్న విజయాలు అందరికీ ఆదర్శమని ఆమె అన్నారు. దివ్యాంగులు స్వావలంబన పెంపొందించుకునేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని, అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న వారు రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాలరక్షాభవన్ కోఆర్డినేటర్ కాంతారావు, మహిళా శిశు సంక్షేమ, విద్యాశాఖ సిబ్బంది, దివ్యాంగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జండుపల్లిలో నామినేషన్ వేసిన విజయ్ కుమార్, వాణిశ్రీ



**యాలాల్ నవంబర్ 28 ప్రజాజ్యోతి :** యలల మండల పరిధిలోని జుంటిపల్లిలో శుక్రవారం రెండో రోజు నామినేషన్లు దాఖలు మొదలయ్యాయి గ్రామానికి చెందిన విజయ్ కుమార్, వాణిశ్రీలు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో జంటుపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు

# మహనీయునికి వందనం

### – పూలే ఆశయాలే మనకు స్ఫూర్తి – జక్కిడి రఘువీరారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా, పూలే యువజన సంఘం మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎల్.బి.నగర్ చౌరస్తాలోని ఆయన విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక అసమానతల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన పూలే గారు అణగారిన వర్గాల విద్యా సాధనకు విశేష కృషి చేశారు. అలాగే సమసమాజ నిర్మాణానికి మార్గదర్శకుడైన ఆయన జీవితం ప్రతి తరానికి ఆదర్శం. ఆయన ఆశయాల సాధనకు పునరంకితం కావడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి



**ఎల్బీనగర్ ప్రజాజ్యోతి ప్రతినిధి :** దేశ సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుల్లో మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అక్షరాస్యత, సమానత్వం, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన ఆయన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని అన్నారు పూలే జీవిత లక్ష్యం సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయాలు, కులవివక్షను నిర్మూలించే దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం. విద్య లేకుండా విముక్తి లేదు" అనే ఆయన సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకం అని ముఖ్య నాయకులు అన్నారు. బాలికల విద్య కోసం స్థాపించిన తొలి మహిళా పాఠశాల భారతీయ విద్యా చరిత్రలో విప్లవాత్మక అని అన్నారు బలహీన వర్గాల కోసం పోరాడిన ఒక మహనీయుడు ప్రతి ఒక్కరం పూలే ఆలోచనలను ఆచరణగా తీసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా వెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ వ్యవస్థాపక అధ్యక్షులు చామకూర రాజు కె.వి గౌడ్ విశ్వనాధుల పుష్పగిరి ఉపేంద్ర యాదవ్ బీసీ జేఏసీ అధ్యక్షుడు దుస్స యాదగిరి నేత బీసీ కులాల సమన్వయ సంఘం అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత వేముల కొండల గౌడ్.

# ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా...

### – ఆర్ అండ్ బి నిర్లక్ష్యానికి నిదర్శనం – రావిరాల చెరువు అలుగు తవ్వారు వదిలేశారు
### – ప్రమాదం జరిగితే మాకేంటి అన్నట్టు అధికారుల నిర్లక్ష్యం
### – కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయని వైనం





**మహేశ్వరం, నవంబర్ 28,(ప్రజా జ్యోతి) :** ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా...అని రావిరాల గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో రావిరాల పెద్ద చెరువు భారీ వర్షాలకు చెరువు నిండిపోయి ఇబ్బంది కలుగుతున్న సందర్భంగా అలుగు వద్ద వాటర్ పోవడానికి తవ్వారు. తోవ్వి చాలా రోజులు అవుతున్నా అలాగే ఉండడంతో ప్రమాదానికి నిలయంగా మారింది. వాటర్ పూర్తిగా తగ్గడంతో తొవ్విన ఆలుగు వద్ద రాత్రి, ఉదయం మంచు కురుస్తున్నందున ప్రమాదం జరిగే ఆస్కారం ఉందని వెంటనే ఆర్ అండ్ బి అధికారులు తొవ్విన ఆలుగును పూడ్చాలని వెంటనే ప్రజలకు ఇబ్బంది కలగకుండా మరమ్మతులు చేయాలని స్థానిక గ్రామ ప్రజలు కోరుతున్నారు. అక్కడ కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదని అక్కడ మరమ్మతులు చేసే వరకు ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత పట్టించుకుంటారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కారం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మండల దినాల్లో అయ్యప్ప స్వాముల కోసం అల్పాహారం ఏర్పాటు చేసిన శ్రీ గణేష్

### – అయ్యప్ప స్వాముల సేవలో గణేష్ ఫౌండేషన్ ఆదర్శం







**బోయినపల్లి నవంబర్ 28 ప్రజాజ్యోతి :** మండల దినాల్లో కఠిన దీక్ష బూని హరిహరునికి పూజలు చేసే అయ్యప్ప స్వాముల కోసం శ్రీ గణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహార ఏర్పాట్లు ప్రశంసనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు.శ్రీ గణేష్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన అల్పాహారం కేంద్రాన్ని సందర్శించిన జంపన ప్రతాప్, అయ్యప్ప స్వాములకు బిక్ష అందజేశారు. అయ్యప్ప స్వామి యొక్క కృప ఎల్లప్పుడూ శ్రీ గణేష్, ఆయన కుటుంబ సభ్యులపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్, అజిత్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా చర్యలతో రోడ్డు మరమ్మత్తులు పూర్తి

### గుంతల సమస్యపై వేగవంతమైన స్పందన





**బోయినపల్లి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** బోయినపల్లి ప్రాంతంలో డైమండ్ పాయింట్ జంక్షన్ ప్రధాన రహదారి గుంతలతో దారుణస్థితిలో ఉన్న రోడ్డు సమస్య పై ప్రజలు చేసిన ఫిర్యాదుతో అధికారులు వెంటనే స్పందించారు. ఈ సమస్య వెలుగులోకి వచ్చిన వెంటనే కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా అధికారులతో కలిసి రోడ్డు పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం అత్యవసరంగా రోడ్డు మరమ్మత్తులను ప్రారంభించి, గుంతలను పూడ్చి తారు రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేశారు. దీనితో ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా రాకపోకలు సులభంగా మారాయి.స్థానికులు ఈ త్వరిత నిర్ణయంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో జంపన ప్రతాప్ నివాళి



**బోయినపల్లి,నవంబర్ 28. (ప్రజా జ్యోతి) :** వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, అంటరానితనం నిర్మూలన, కులవ్యవస్థ రద్దు కోసం జీవితాంతం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు ప్రతి ఒక్కరూ అనుసరించాల్సినవని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం బీసీ ప్రజా చైతన్య వేదిక అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంపన ప్రతాప్, పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు బానుక మల్లికార్జున్, ఓం ప్రకాష్ యాదవ్, వేణుగోపాల్ ముదిరాజ్, బండి శ్రీను, రాజు ముదిరాజ్, బ్రహ్మచారి, మాల్యాద్రి, ముత్యాలు, కృష్ణ ముదిరాజ్, విశ్వరాజ్, దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు కరపత్రం ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) శాతవాహన విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 4,5 ఫిబ్రవరి 2025 న "భారత ఆర్థిక వ్యవస్థ పై కృత్రిమ మేధస్సు యొక్క ప్రభావం" అనే అంశంపై రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సు కరపత్రమును విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు.ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి ,ఓ ఎస్ డి టు విసి డాక్టర్ హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి



డాక్టర్. సురేష్ కుమార్ విడుదల చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వివిధ అంశాలపై కృత్తిమ మేధస్సు యొక్క ప్రభావం,భారత ఆర్థిక వ్యవస్థ పై కృత్రిమ మేధస్సు ప్రభావం దాని యొక్క పర్యవసానాలు మొదలకు అంశాలపై వ్యాసాలను జాతీయస్థాయిలోని మేధావులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ,పరిశోధకులు, విద్యార్థులు డిసెంబర్ 30 లోపు పంపించాలని, వచ్చిన వ్యాసాలు అన్నింటిని క్రోడీకరించి ఉత్తమమైన వ్యాసాలను జర్నల్స్ లో ప్రచురించడం జరుగుతుందని సదస్సు కన్వీనర్ అర్థశాస్త్ర విభాగాధిపతి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కోడూరీ శ్రీవాణి తెలిపారు.. ఈ కార్యక్రమంలో సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య ఏం. వరప్రసాద్, విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సూరేపల్లి సుజాత, డాక్టర్ కే. పద్మావతి. డాక్టర్ ఉమేరా , డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ టైని టాట్స్ లో వండర్ వరల్డ్ ఫెస్ట్

కరీంనగర్ టౌన్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) స్థానిక వావిలాల పల్లి లోని ఆల్ఫో ర్స్ టైనీ టాట్స్ ప్రీ ప్రైమరీ బ్లాకులో వండర్ వరల్డ్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై విద్యార్థులకు తమ అమూల్యమైన



సందేశాన్ని ఇచ్చారు.ఈ ఫెస్టిను మూడు విభాగాలుగా వర్ణించారు. మొదటిది విఎన్ఆర్ ఎయిర్ లైన్స్ రెండవది ఆల్ ఫోర్స్ ఫైర్ లెస్ రెస్టారెంట్ మూడోది కమ్యూనిటీ హెల్పర్స్ ఈ విషయాలపై డాక్టర్ వి నరేందర్ రెడ్డి చక్కటి వివరణ ఇచ్చారు.విద్యార్థులకు ఏర్పోర్ట్ అంటే,ఎయిర్ లైన్స్ అంటే ఏమిటో చక్కగా వివరించారు.విద్యార్థులకు జంక్ ఫుడ్ తినడం వలన వచ్చే వ్యాధుల గురించి తెలిపారు. విద్యార్థులు చాలా చక్కగా తమ విభాగాలలో నైపుణ ప్రదర్శించారు. వారిలో ఉన్న సృజనాత్మకతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రిన్సిపల్, టీచర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను కలిసిన సివిల్ సర్జన్ అర్ఎంఓ డా.ప్రమీల

జగిత్యాల టౌన్, నవంబర్ 28,ప్రజాజ్యోతి జగిత్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సివిల్ సర్జన్ అర్ ఎం ఓ గా నూతనంగా నియామకం అయిన డా.ప్రమీల జగిత్యాల ఎమ్మెల్యే



డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ అర్ఎంఓ డా.గీతిక ఉన్నారు .

## లోకమాత పోచమ్మ తల్లిని దర్శించుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల టౌన్,నవంబర్ 28,ప్రజాజ్యోతి. జగిత్యాల పట్టణంలోని పురాణిపేటలో గల శ్రీ లోకమాత



(గాజుల)పోచమ్మ ఆలయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను మంత్రి కి అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్నుల వసూళ్ళ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 28( ప్రజాజ్యోతి) ఆస్తి పన్నుల వసూళ్ళ పై ప్రత్యేక దృష్టి సారించివంద శాతం పన్నులు వసూళ్లు చేసేలా రెవెన్యూ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం రోజు రెవెన్యూ విభాగం ఆర్వోల్, ఆర్ ఐలు, వార్డు ఆఫీసర్లు, ఇంజనీరింగ్ విభాగం డీఈలు, ఏఈలు, అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ఆస్తిపన్నుల వసూళ్ళు, ఫంక్షన్ హాల్స్, పెంట్రోల్ బంక్స్, కొత్తగా విలీనం చెందిన గ్రామాల డివిజన్ల అండర్ అసెస్మెంట్లు, 2019 విలీన గ్రామాల డివిజన్ల అండర్ అసెస్మెంట్స్ టాక్స్ సవరణ, 2021 నుండి ఆర్ ఓ, ఆర్ఐ లాగిన్ పెండింగ్ సెల్ఫ్ అసెస్మెంట్స్ రీ వెరిఫికేషన్, ఎలాంటి నిర్మాణం లేకుండ ఇంటి నెంబర్ల పై తనిఖీ, ప్రభుత్వ స్థలంలో అక్రమనిర్మాణాల పై తనిఖీ, కమర్షియల్ ప్రాపర్టి టాక్స్ లో పెద్ద బకాయి దారుల ఆస్తి పన్నుల వసూళ్ళు, కమర్షియల్ మీటర్ కెటగిరి 2 పొందిన వారి ప్రాపర్టీ టాక్స్ ను కమర్షియల్ టాక్స్ గా మార్చుట, టాక్స్ మినహాయింపు దారుల రీ వెరిఫికేషన్, యూసేజ్ చేంజ్ ఉన్న ప్రాపర్టీ అండర్ అసెస్ చేయుట తదితర అంశాలపై సూదీర్ఘంగా చర్చించారు. వార్డు ఆఫీసర్ వారిగా ఆస్తి పన్నుల వసూళ్ల వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ వార్డు ఆఫీసర్ల వారిగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం వంద శాతం ఆస్తి పన్ను





వసూలు చేయాలని ఆదేశించారు. మొండి బకాయి దారులు పన్నులు చెల్లించేలా చర్యలు తీస్కోని... వారం రోజుల్లో చెల్లించని బకాయిదారులకు నోటీసులు జారీ చేయాలన్నారు. పన్నులు చెల్లించని బకాయి దారుల నల్లా కనెక్షన్ తొలగించాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ఎలాంటి పన్నులు బకాయి లేకుండ చర్యలు తీస్కోవాలన్నారు. విలీన గ్రామాల డివిజన్ల తో పాటు నగర వ్యాప్తంగా ఉన్న ఫంక్షన్ హాల్ , పెపెంట్రోల్ బంకులకు సంబంధించిన వివరాల జాబిత ప్రకారం అండర్ అస్మెంట్ పూర్తి చేసి ఆన్ లైన్ చేయాలని ఆదేశించారు. కొత్తగా నగరపాలక సంస్థ లో విలీనం చెందిన గ్రామాల డివిజన్ల లో అండర్ అసెస్మెంట్లు, 2019 లో విలీనం చెందిన గ్రామాల డివిజన్ల అండర్ అసెస్మెంట్లు ప్రాధాన్యత క్రమంలో



పూర్తి చేసి...ఆస్తి పన్నుల ఎక్కవ తక్కువలను సవరించాలన్నారు. 2021 నుండి ఆర్ఐ ఆర్ఐ లాగిన్ లలో ఉన్న సెల్ఫ్ పెండింగ్టక్ అసెస్మెంట్లు రీ వెరిఫికేషన్ చేసి క్లియర్ చేయాలన్నారు. ఎలాంటి నిర్మాణం లేకుండ హౌజ్ నెంబర్ ఉన్న వాటిని గుర్తించి... హౌజ్ నెంబర్ ఉంటే తొలగించాలని ఆదేశించారు. ప్రధానంగా కమర్షియల్ ప్రాపర్టీల పై ప్రత్యేక దృష్టి పెట్టి వాటికి సంబంధించిన పెద్ద బాకాయి దారుల పన్నులను తప్పక వసూళ్ళు చేయాలన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్నులను కూడ వసూళ్ళు చేయాలని ఆదేశించారు. మొండి బకాయి దారులు పన్నులు చెల్లించకుంటే నోటీసిలు జారీ చేసి... పన్నులు చెల్లించ కుంటే నల్లా కనెక్షన్స్ తొలగించాలని ఆదేశించారు. ఎన్ పి డిసిఎల్ కమర్షియల్ విద్యుత్ మీటర్లు ఉన్న ప్రాపర్టీల ఆస్తి పన్నులను కమర్షియల్ టాక్స్ గా మార్చాలన్నారు. యూసేజ్ చేంజ్ ఉన్న అండర్ అసెస్మెంట్లు కూడ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం లబ్ధిదారులకు అందించే ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి త్వరగా గ్రౌండ్ వర్క్ పూర్తి చేసి... నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, ఎంహెచ్ ఓ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

కరీంనగర్ టౌన్, నవంబర్ 28( ప్రజాజ్యోతి) వేసక్టమీ అవగాహన శస్త్ర చికిత్స పక్షోత్సవాలలో భాగంగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరుగుతున్న కుటుంబ నియంత్రణ వేసక్టమి శస్త్ర చికిత్స ల క్యాంపును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ కుటుంబ నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సన జవేరియా తో కలిసి శుక్రవారం సందర్శించారు.

ఈ సందర్భంగా అక్కడ వేసక్టమి శస్త్ర చికిత్సలు చేసుకోబోతున్న చేసుకున్న అర్హులైన దంపతులను కలిసి మాట్లాడుతూ పిల్లలు వద్దనుకున్న వారికి ఇది చాలా సులువైన మార్గమని తెలిపారు.దీనివల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదని వారం రోజులపాటు ఇచ్చిన సూచనలను పాటిస్తూ రెస్ట్ తీసుకుని మామూలు దైనందిన జీవితాన్ని కొనసాగించవచ్చని తెలిపారు. వేసక్టమి ఆపరేషన్ జరిగిన కొన్ని నెలల వరకు మరేదైనా తాత్కాలిక కుటుంబ నియంత్రణ ( కండోమ్ వాడటం)పద్ధతిని అవలంబించాలని తెలిపారు. దీనివల్ల ఇదివరకే ఆపరేషన్ కు ముందు నిల్వ ఉన్న శుక్రకణాల వల్ల గర్భం రాకుండా ఉ ంటుందని, ఈ వేసెక్టమి శస్త్ర చికిత్స పురుషుల ఆరోగ్యానికి, శక్తికి, పురుషత్వానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు అన్నారు. కాబట్టి అర్హులైన దంపతులలో పురుషులందరూ తమ కుటుంబ బాధ్యతగా, సామాజిక బాధ్యతగా గుర్తించి వేసక్టమి



ఆపరేషన్ చేయించుకోవాలన్నారు. ఈ వేసక్టమీ శస్త్ర చికిత్సల క్యాంపులో వేసెక్టమి సర్జన్ గా సీనియర్ వైద్యులు డాక్టర్ మహమ్మద్ అలీం పాల్గొని వేసెక్టమి శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందన్నారు. ఆస్పత్రిలో 07,సామాజిక ఆరోగ్య కేంద్రం జమ్మికుంటలో 06, మొత్తము 13 మందికి వేసక్టమి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగాయన్నారు. డిసెంబర్ 4వ తేదీ వరకు జిల్లా ఆస్పత్రిలోనూ ,ఏరియా ఆసుపత్రి హుజురాబాద్ లోను, సామాజిక ఆసుపత్రి జమ్మికుంట లోను వేసెక్టమి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

కుటుంబ నియంత్రణ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు

ఈ కార్యక్రమంలో పి ఓ ఎమ్ హెచ్ ఎన్/ పిఓ కుటుంబ నియంత్రణ డాక్టర్ సన జవేరియా , వైద్య సిబ్బంది, వేసక్టమి శాశ్వత కుటుంబ నియంత్రణ కు అర్హులైన దంపతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తా

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల టౌన్, నవంబర్ 28, ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, ఐ న్యూస్ రిపోర్టర్ మమ్మద్ షఫీ అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి లక్ష్మణ్ కుమార్ షఫీ చికిత్స కోసం రూ. 50,000 ఆర్థిక సాయం అందజేశారు.శుక్రవారం రోజు జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్థిక సహాయాన్ని అందించారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తాను రాజకీయంగా ఎదగడానికి కారణమైన పాత్రికేయ మిత్రులను ఎప్పుడు మరిచిపోనని అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగిత్యాల పాత్రికేయులు తనకు ఎన్నో విధాల సహకరించారని గుర్తు చేశారు.పాత్రికేయులకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.పాత్రికేయుడు షఫీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తాను వ్యక్తిగతంగా ఆసుపత్రికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి త్వరగా శస్త్ర చికిత్స జరిగేలా చూడడం జరిగిందన్నారు.ఆసుపత్రి బిల్లును కూడా సాధ్యమైనంత మేరకు తగ్గించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. షఫీ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తాను రు.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్



తెలిపారు.తాను కిందిస్థాయి నుండి ఎదిగిన వ్యక్తినని, పాత్రికేయుల సాధక బాధకాలు తనకు తెలుసునన్నారు. పాత్రికేయులకు ఎలాంటి సమస్య వచ్చినా వాటిని పరిష్కరించడంలో ముందుంటానని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ప్రజలు ఇచ్చిన అవకాశంతో మంత్రిగా ఎదిగానని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉ ంటానన్నారు. జగిత్యాల ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ చంద్ర ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురి కాగా తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకొని విద్యార్థి కుటుంబానికి ఒక్క పైసా కూడా ఖర్చు కాకుండా రూ. 18 లక్షలు ఆసుపత్రి బిల్లు తన మంత్రిత్వ శాఖ ద్వారా చెల్లించినట్లు తెలిపారు. షఫీ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ప్రత్యేక శ్రద్ధ చూపి ఆర్థిక సాయం అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు పాత్రికేయుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సీనియర్ పాత్రికేయులు పిఎస్ రంగారావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి,జిల్లా యూనియన్ నాయకులు గడ్డల హరికృష్ణ, హైదర్, సిరిసిల్ల వేణుగోపాల్, నరేష్, రాజిరెడ్డి, పవిత్ర, సీనియర్ పాత్రికేయులు టీవీ సూర్యం, మల్లారెడ్డి, అంజయ్య, మదన్మోహన్ ప్రదీప్,వంశీ,రాజేష్, నారాయణరెడ్డి మారుతి, లక్ష్మణ్, సట్ట శ్రీనివాస్, ఇక్రమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు లక్ష్యంగా పని చేయాలి

### పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దిశానిర్దేశం

తిమ్మాపూర్ నవంబర్ 28( ప్రజాజ్యోతి ) పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించడం వంటి తదితర అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి



పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో జరిగిన పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తే గెలుపు సాధ్యమన్నారు.పట్టింపులకు పోకుండా పంచాయతీల్లో పట్టు సాధించడంపైననే దృష్టి సారించడమే కాకుండా ఆ దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకు,కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్, గన్నేరవరం మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ఎస్.కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, పోలు రాము,రమేశ్, మాతంగి అనిల్, బొడ్డు సునిల్, రవీందర్ రావు, శ్రీధర్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి గౌడ్, ఒడ్నాల నర్సయ్య, కె.రాంప్రసాద్,బుర్ర శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో 'శ్రీ విష్ణు మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞ' కరపత్ర ఆవిష్కరణ

కోరుట్ల, నవంబర్ 28 ప్రజాజ్యోతి సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 4 నుండి 10 వరకు నిర్వహించబోయే 'శ్రీ విష్ణు మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞ' కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శుక్రవారం ఆవిష్కరించారు.అష్టాదశ మహా పురాణ ప్రవచనాల పరంపరలో భాగంగా నాల్గవ కార్యక్రమంగా నిర్వహించబడుతున్న ఈ ప్రవచన యజ్ఞంలో, శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ శ్రీ విష్ణు మహాపురాణాన్ని సందేశభరితంగా వివరిచనున్నారు.ప్రవచనాలు ప్రతిరోజూ ప్రత్యక్షంగా పాల్గొనేవారితో పాటు టీవీ లైవ్ ద్వారా కూడా ప్రసారం కానున్నాయి. కోరుట్ల పట్టణం మరియు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై ఆధ్యాత్మిక లాభం పొందాలని నిర్వాహకులు కోరారు.కార్యక్రమ ఆవిష్కరణలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, భగవద్గీత కమిటీ చైర్మన్ దొంతుల రాంకిషన్, అన్నదాన కమిటీ కన్వీనర్ గంప శివకుమార్ సహా నిర్వాహకులు వొటారి చిన్నరాజన్న,



వొడ్నాల రామారావు, మంచాల రాజలింగం, రాచమడుగు శ్రీనివాసరావు, తోకల రమేష్, భోగ శ్రీధర్, కట్కం రంజిత్, రుద్ర సుధాకర్, బాశెట్టి కిషన్, ఎలిమి బుచ్చన్న, ఎలగందుల రాజేంద్రప్రసాద్, మేడి లక్ష్మీకాంత్ గుప్త, గుండేటి బృగుమహర్షి, దొంతుల రమేష్, ఎలిమి శంకర్, గొడ్డుబర్ల చంద్రశేఖర్, శక్కరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసమే నా బలం

**- సర్పంచ్ పోరులో ముందడుగు వేసిన గోపిడి శ్రీనివాస్ రెడ్డి**

**- ప్రజలే నా బలం ప్రజల సేవే నా లక్ష్యం.**

మల్లాపూర్ నవంబర్ 28, ప్రజాజ్యోతి: స్థానిక సంస్థల ఎన్నికల సందడి మల్లాపూర్ మండలకేంద్రన్ని కమ్మేసిన వేళ%ొ% ప్రజల మనసులు గెలుచుకున్న, ప్రజాస్వామ్య పంథాలో నడిచే నాయకుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించారు.ఉదయం ఇంటినుండి ఆయన ప్రజల మధ్య భారీ వెల్కమ్తో ర్యాలీ ప్రారంభమైంది. ప్రజలతో నడిచిన నాయకుడు%ొ% ప్రజల కోసం పనిచేసే నాయకుడు అనే నినాదాలతో అనుచరులు ఉ త్సాహభరితంగా



నడుచుకుంటూ ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించిన ఆయన మాట్లాడారు.. ప్రజలే నా బలం%ొ% ప్రజల సేవే నా లక్ష్యం అని అన్నారు. నేను ముందడుగు వేసింది నా కోసం కాదు ఈ గ్రామం కోసం, ఈసారి గెలుపును ప్రజలే ఖరారు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.మల్లాపూర్లో ఆయన నామినేషన్తో రాజకీయ చర్చలకు కొత్త ఊపు వచ్చింది. ప్రజలకు చేరువైన నాయకుడిగా, ప్రతి ఇంటి సమస్య తెలుసుకున్న నాయకుడిగా ఉన్న ఆయన పోటీ స్థానికంగా హాట్టాపిక్గా మారింది.

# ఎన్నికలపై అవగాహన సదస్సు

– రాజకీయ పార్టీల నాయకులతో పోలీసుల సమావేశం

**ముదిగొండ నవంబర్ 28(ప్రజా జ్యోతి)** గ్రామాలను అభివృద్ధి చేసుకునే దిశగా ఏకగ్రీవాలకు వీలైనంతవరకు ప్రాధాన్యత ఇవ్వండి.గ్రామాల అభివృద్ధి కోసం పోటీపడే మీరు ఘర్షణలకు పాల్పడి ఆర్థికంగా నష్టపోవద్దు.ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, మతాలకు సంబందించిన ప్రదేశాల్లో రాజకీయ వేదికలు నిర్వహించవద్దు.సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో రాజకీయ వివాదాలు చోటు చేసుకునే పోస్ట్ చేయరాదు, అట్టి వారిపై చర్యలు తీకుంటాం. వివాదాస్పద పోస్టు చేయకుండా చర్యలు తీకోవలసిన బాధ్యత గ్రూపు అడ్మిన్లదే.ఎన్నికల ప్రచారాలకు తప్పనిసారి అనుమతి తీసుకోవాలి.ఎన్నికల ఫలితాల అనంతరం విజయం సాధించిన వారు ర్యాలీలు ఊరేగింపులకు అనుమతి లేదు.రాజకీయ నాయకులు, ప్రజలు చట్టానికి, పోలీస్ లకు సహకరించాలి. ఎన్నికల నియమావళి పాటిస్తూ వివాదాలకు, ఘర్షణలకు తావు లేకుండా గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి.గ్రామపంచాయతీ ఎన్నికల సందర్బంగా ముదిగొండ లో రాజకీయ పార్టీలకు ఏర్పాటు చేసిన అవగహన సదస్సులో ఖమ్మం గ్రామీణ ఏసిపి తిరుపతిరెడ్డి సీఐ మురళి, ఎస్సైలు హరిత, కృష్ణ ప్రసాద్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన చర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి




**సత్తుపల్లి నవంబర్28(ప్రజా జ్యోతి)** పట్టణంలోని కొమ్మేపల్లి కాలనీలో ఇటీవల నూతనంగా నిర్మించిన చర్చిని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెను సాధారణంగా ఆహ్వానించి, ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటు చేసినారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీకి అనుగుణంగా సింగరేణి సహకారంతో ఈ చర్చి నిర్మాణం చేయటం అందరికీ అభినందనీయమని అన్నారు. కొమ్మేపల్లి కాలనీలో అన్ని సౌకర్యాలు ఉంటే ప్రజలు సద్వినియోగం చేసుకుంటారని, బయటకి వెళ్లే అవకాశం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో జే వి ఆర్ ఓ సి పిఓ ప్రహ్లాద, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, ఉడతనేని అప్పారావు, చల్లగుండ్ల కృష్ణయ్య, సింగరేణి అధికారులు,కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.


## అంతర్జాతీయ అంతర్జాల
# కథా సదస్సుకు పోతురాజుకు ఆహ్వానం



**సత్తుపల్లి నవంబర్28(ప్రజా జ్యోతి)** ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' ఆధ్వర్యంలో నవంబర్ 30వ తేదీన జరిగే అంతర్జాతీయ అంతర్జాల బాల సాహిత్య భేరీలోపాల్గొనడానికి బాల సాహిత్య రచయిత ఆవుల పోతురాజుకు ఆహ్వానం అందింది.తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ శతాధిక బాల రచయితల సమ్మేళనాన్ని ఈనెల ముప్పైన 'బాల సాహిత్య భేరీ'పేరుతో నిర్వహిస్తున్నది. అంతర్జాల వేదికగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా వందకు పైగా బాల సాహితీవేత్తలు పాల్గొంటున్నారు.సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుచున్న పోతురాజు ఆరోజున జరిగే బాల సాహిత్య భేరీలో ప్రధమంగా కథల విభాగాన్ని నిర్వహిస్తున్నారు.ఇందులో పాల్గొనే రచయితలు ఇరవై ఆరుగురు తాము రాసిన కథలలో ఒక దానిని చదివి వినిపిస్తారు.ఆవుల పోతురాజు తాను రచించిన'నాన్నే నా హీరో' పుస్తకం నుండి ఒక కథను చదివి వినిపిస్తారు. ఈ మేరకు తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి,నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర,సమన్వయ కర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ నుండి పోతురాజుకు ఆహ్వానం అందింది. అరుదైన ఈ అవకాశాన్ని దక్కించుకున్న పోతురాజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే సోందు,తెలుగు ఉపాధ్యాయిని ఎం.రమాదేవి, గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజులతో పాటు పాఠశాల ఉపాద్యాయులు అభినందనలు తెలియజేశారు.

## ఆస్తకిగా తిలకించి చరిత్ర తెసుకొని
## ఫిలాటికల్ ఎగ్జిబిషన్ సందర్శించిన గ్లోబల్ రెయిన్ స్కూల్ విద్యార్థులు

– స్టాంపుల ప్రదర్శనలతో విద్యార్థులకు విజ్ఞానం
– గ్లోబల్ రెయిన్ స్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్





**పాలేరు ఆర్ సి నవంబర్ 28 ప్రజాజ్యోతి** తపాలా శాఖ ఆధ్వర్యాన ఖమ్మంలో ఏర్పాటు చేసిన ఫిలాటికల్ ఎగ్జిబిషన్(స్టాంపుల ప్రదర్శన)ను శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో స్కూల్ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్టాంపులను ఆసక్తిగా తిలకించారు. పోస్టల్ స్టాంపు చరిత్రను తెలుసుకున్నారు. 108 ఫ్రేముల్లో 3,456 జాతీయ, అంతర్జాతీయ స్టాంపులను చూశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మాట్లాడుతూ ఫిలాటిల్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని తెలిపారు. నేటి విద్యార్థులకు సోషల్‌మీడియా తెలిసినంతగా పోస్టాఫీసు గురించి తెలిసే అవకాశం లేదన్నారు. విజ్ఞానంతో పాటు మన చరిత్రను తెలుసుకునే అవకాశం ఫిలాటికల్ ఎగ్జిబిషన్ ద్వారా లభించిదన్నారు. మన చరిత్ర, మన వైభవాన్ని తెలుసుకునేందుకు ఈ ప్రదర్శన ఒక సువర్ణ అవకాశమన్నారు. దీని ద్వారా భారతదేశ చరిత్రపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుందన్నారు. నేటి తరానికి చరిత్రను అందించే అవకాశం లభించిందన్నారు. దేశ చరిత్ర తెలుసుకునేందుకు విద్యార్థులకు ఈ ప్రదర్శనకు తీసుకవెళ్లినట్లు పేర్కొన్నారు.

## భద్రాచలం త్రివేణి కళాశాల
# విద్యార్థి అండర్ 14 క్రికెట్ జట్టుకు ఎంపిక



**భద్రాచలం టౌన్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి)** భద్రాచలం పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14 క్రికెట్ జట్టు ఎంపికల్లో భాగంగా భద్రాచలం త్రివేణి కళాశాల విద్యార్థి మడిపల్లి నిపున్ ఎంపికయ్యాడు. ఖమ్మం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14 క్రికెట్ జట్టు ఎంపికలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. త్రివేణి కళాశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మడిపల్లి నిపున్ జిల్లా జట్టుకు ఎంపిక కావడంతో కళాశాల యాజమాన్యం అతనిని అభినందించారు. తదుపరి జిల్లా స్థాయి పోటీలు ఎక్కడ జరిగేది త్వరలోనే తెలియజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణ

- సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు
- ఎంసిసి ఉల్లంఘనల పట్ల కఠినంగా వ్యవహరించాలి
- ఎన్నికల ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు
- ఎన్నికల ప్రచార ప్రక్రియను రెవెన్యూ అధికారులు రెగ్యులర్‌గా మానిటర్ చేయాలి
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లాలో పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధ నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు, కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్,అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని, ఎక్కడ చిన్న పొరపాటు జరగడానికి ఆస్కారం ఇవ్వవద్దని, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణ జరగాలని స్పష్టం చేశారు. ఎం.సి.సి.నిబంధనలు ఉల్లంఘనలు జరగకుండా చూడాలని, అభ్యర్థులు వినూత్న రీతిలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తారని, దీనిని నిరోధించేందుకు పక్కా నిఘా పెట్టాలని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఎక్కడా కూడా ఎన్నికల ప్రచారంలో భాగస్వామ్యం కావద్దని తెలిపారు. అభ్యర్థుల ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, తద్వారా ఎన్నికల పట్ల నమ్మకం పెరుగుతుందని, చిన్న ఫిర్యాదును కూడా నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.ప్రతి ఒక్కరు తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తూ బృందంగా పని చేయాలని, ఎన్నికలు పారదర్శకంగా జరగాలని అన్నారు. ఎఫ్.సి.టి.,ఎస్.ఎస్.టి.ఏర్పాటు, ఫిర్యాదుల నమోదు టోల్ ఫ్రీ నెంబర్ 1077 పట్ల విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు.అనంతరం ఎన్నికల సిబ్బంది శిక్షణ,బ్యాలెట్ పేపర్, ప్రింటింగ్ మెటీరియల్ మొదలగు వివిధ అంశాలకు సంబంధించిన అంశాలను సంబంధిత నోడల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి వచ్చే వివిధ ఫిర్యాదులను పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు డిఆర్ఓ ఆధ్వర్యంలో వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1077 పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.నామినేషన్లు ముగిసి అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత ప్రలోభాలు పెరిగే అవకాశం ఉందని, క్షేత్రస్థాయిలో బృందాలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రచారంను తహసిల్దార్, ఆర్డిఓ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, కులాలు, మతాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే రికార్డు చేసి నిబంధనలను ప్రకారం వారిని పోటీ నుంచి తొలగించే అవకాశం ఉంటుందని అన్నారు.ఎన్నికల సిబ్బంది కేటాయింపు పోలింగ్ కేంద్రాల వారీగా 3వ ర్యాండమైజేషన్ సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో చేపట్టాలని అన్నారు. ప్రస్తుత ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థి నుంచి ఎన్నికలు ముగిసిన 45 రోజుల లోపు వ్యయం వివరాలు సేకరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూలి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చాలా తీవ్రంగా ఉంటుందని, ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. కులాలు, మతాల మధ్య ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలు ఉపేక్షించడం జరగదని అన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,డిఆర్డిఓ సన్యాసయ్య, డీపీఓ ఆశాలత, డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, డిఈఓ చైతన్య జైని, సిపిఓ శ్రీనివాస్, ఆర్టీఓ వెంకట రమణ, డిసిఓ గంగాధర్, ఆర్డీఓ నరసింహా రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, డిప్యూటీ సిఈఓ నాగ పద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఈడిఎం.దుర్గా ప్రసాద్సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే మట్టా





**కల్లూరు నంబరు 28 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై భాగం నీరజ ప్రభాకర్ చౌదరి దంపతులకు బహుమతి అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో మంత్రోచ్ఛారణ ఆశీర్వాదాలు బంధుమిత్రుల నడుమ భాగం కుటుంబ సభ్యులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం భాగం నీరజ ప్రభాకర్ దంపతులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు ఆడపడుచు వాయనం చీరె సారెతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తోమతొట్టి ఆనంద్ బాబు, ఎస్సై డి. హరిత, కల్లూరు వ్యవసాయ ఈవో సత్యనారాయణ, జగదీష్, సంపత్, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు, పరిమి భరత్, దామాల రాజు, మర్సకట్ల బాలశౌరి, బైర్ల కాంతారావు, తురాబ్ అలీ, ఉబ్బన రాంబాబు, జంగం నరసింహారావు, వేము దినాకర్, మేకల రవి, దామల సురేష్, ఉబ్బన రాజా, బీరవల్లి మాధవ్, నాగిరెడ్డి, లాలయ్య, పొన్నూరు వెంకటేశ్వర్లు, ముక్కారపు విజయరావు, కృష్ణారెడ్డి, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, మోహన్ నాయక్, శివ నాయక్, పంతులు నాయక్, బానోతు ప్రసాదు, కృష్ణ, ఖమ్మంపాటి శ్రీనివాసరావు, వీరాస్వామి, కుంచాల గురవయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి




–
సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు
- ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలి
- ప్రసార మాధ్యమాల ప్రకటనలపై నిఘా పెట్టాలి
- పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఎన్నికల విధులను అధికారులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు, పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి సెల్, మీడియా సెంటర్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని, నిబంధనలను రూపొందించిందని వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయడం మన కర్తవ్యమని అన్నారు.1077 టోల్ ఫ్రీ నెంబర్, సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే క్షేత్ర స్థాయిలో ఉన్న బృందాలకు తెలియజేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో పనిచేసే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలైన్స్ బృందాల వివరాలను నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయాలని సూచించారు.సామాజిక మాధ్యమాల్లో ఎన్నికలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ జరగాలని, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వచ్చే ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేసుకుని వెంటనే క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలకు సమాచారం అందించాలని అన్నారు.సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణ పట్ల అపోహలు కలిగే దుష్ప్రచారాలు గమనించిన వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం చేరే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బృందం మూడు షిఫ్టులలో 24 గంటల పాటు పనిచేస్తుందని, దానికి అనుగుణంగా సిబ్బంది నియామకం, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, డిపిఓ ఆశాలత,డీపీఆర్ఓ ఎం.ఏ. గౌస్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు మురళి,రమేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం కోసం
# గ్రీన్ భద్రాద్రి చేస్తున్న సేవలు ప్రశంసనీయం

– ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి

**భద్రాచలం టౌన్, నవంబర్ 28(ప్రజాజ్యోతి)** గురువారం గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, మాట్లాడుతూ, మొక్కలు నాటడం అనేది గొప్ప విషయమని, గ్రీన్ భద్రాద్రి వారు గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ, పట్టణంలో పచ్చదనాన్ని, ఆహ్లాద కరమైన వాతావరణం పంచుతున్నారని, ఈ మహోన్నత కార్యక్రమం వెనుక ఎంతో శ్రమ కష్టం ఉన్నాయని, విద్యార్థులు సైతం మొక్కలు నాటి, పర్యావరణ అభివృద్ధి కోసం పాటు పడాలని గ్రీన్ భద్రాద్రికి అభినందనలని, ప్రతీ ఒక్కరు తమవంతు భాధ్యతగా మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, గ్రీన్ భద్రాద్రి పూర్వ అధ్యక్షులు జి. యస్. శంకరరావు, గోళ్ళ భూపతి రావు, గ్రీన్ భద్రాద్రి కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, కళాశాల ఉపన్యాసకులు భారతి, రాజేశ్వరి, సామ్రాజ్యం, రత్నం, గరుడాచలం,భోదనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా
# జ్యోతిరావు పూలే 135 వర్ధంతి



**కొత్తగూడెం,నవంబర్ 28(ప్రజా జ్యోతి):** కొత్తగూడెం ఓబిసి ఆధ్వర్యంలో శ్రీ మహాత్మాజ్యోతిరావు పూలే 135 వర్ధంతిని గాంధీ కాలనీ నందు శుక్రవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించరు.ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ జిల్లా కోఆర్డినేటర్, బిజెపి సీనియర్ నాయకులు ఆకుల నాగేశ్వర రావు గౌడ్. బిజెపి సీనియర్ నాయకులు కొదమ సింహం పాండురంగ చారి. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రాజమౌళి, సువర్ణ కంటి మోహన్ రావు గౌడ్, భూక్య రాజేష్ నాయక్,తెల్లం నరసింహారావు దొర, నిమ్మటూరి రామారావు, గౌడీ సంపత్ గౌడ్, కూరపాటి రామారావు, సతీష్ గౌడ్,సురేష్, పేంటీ శ్రీకాంత్,వర్మ, ఉబ్బనపల్లి వినీల్ కుమార్,కొల్లూరు నాగభూషణం, శ్రీధర్, ప్రేమ చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కో.. అంటే కోకాపేట..

మొదటిపేజీ తరువాయి..

విలువ బంగారాన్ని మించి పెరిగిపోయి రికార్డు సృష్టిస్తున్నాయి. కోకాపేట్ పరిసర ప్రాంతాల్లో కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేలంలో కోకాపేట నియోపోలీస్ భూములు రికార్డు స్థాయి ధర పలికాయి. రెండో విడత వేలంలో ఎకరాకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. 151 కోట్ల రూపాయలు పలికి హెచ్ఎండిఏకు కోట్లు కురిపించాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో కోకాపేటలోని నియోపొలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం రూ.151.25 కోట్ల రికార్డు ధర పలికింది. నియోపోలిస్‌లోని ప్లాట్ నంబర్ 15, 16లోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా.. రూ.1,353 కోట్లు



ఆదాయం లభించింది. హైదరాబాద్ కోకాపేట్ లో ఉన్న భూముల రెండో విడత ఈ-వేలం శుక్రవారం ముగిసింది. నియోపోలిస్ దగ్గర ఉన్న ప్లాట్ నెంబర్ 15 లో ఎకరానికి 151 కోట్ల 25 లక్షలు పలికిన ఎకరం ధర పలికి రికార్డు సృష్టించింది. అదే విధంగా ప్లాట్ నెంబర్ 16 లో ఎకరం ధర 147 కోట్ల 75 లక్షలు పలికింది.రెండో విడత వేలంలో భాగంగా 9.06 ఎకరాల భూమిని వేలం వేసిన ఊఓఆం .. 1,3 కోట్ల 52 లక్షల ఆదాయాన్ని పొందింది. ఎ÷-లాట్ నెంబర్ 15 లో 4.03 ఎకరాలకు గాను 609 కోట్ల 55 లక్షలు పొందినట్లు ఊఓఆం అధికారులు తెలిపారు. అదే విధంగా ఎ÷-లాట్ నెంబర్ 16 లో 5.03 ఎకరాలకు గాను 743 కోట్లు పొందినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న జరిగిన మొదటి విడత వేలంలో రికార్డు స్థాయిలో ఎకరానికి 137.25 కోట్లు పలికిన సంగతి తెలిసిందే.. కోకాపేట నియోపోలిస్ లో 29 ఎకరాలతో పాటు మూసాపేట దగ్గర ఉన్న 16 ఎకరాల భూములకు వేలం వేసేందుకు సిద్దమైంది హెచ్ఎండీఏ.డిసెంబర్ 3, 5 తేదీల్లో మిగతా ఎ÷-లాట్లకు ఈ వేలం జరగనుంది. కోకాపేట్ నియోపోలీస్ ప్లాట్లకు ఎకరానికి 99 కోట్లు, కోకాపేట గోల్డెన్ మైల్ ప్లాట్లకు 70 కోట్లు, మూసాపేట్ ప్లాట్ల కు 75 కోట్ల చొప్పున ప్రారంభ ధరను నిర్ణయించింది హెచ్ఎండీఏ. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో ప్లాట్లను కొనుగోలు చేసే వారికి ఆకాశమే హద్దుగా ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునేందుకు అనుమతులు ఇస్తారు. ఈ లేఅవుట్‌లో అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.40 ఎకరాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారు. ఇందులో సైక్లింగ్ ట్రాక్స్, 45 మీ. వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలను కల్పించారు. అలాగే కమర్షియల్, రెసిడెన్సీ, ఎంటర్‌టైన్‌మెంట్‌ల అవసరాలకు భవనాలు నిర్మించుకునేందుకు అనుమతించనున్నారు.

## పంచాయితీ ఎన్నికలపై సీఎం ఫోకస్

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్ పర్యటించనున్నారు. సీఎం రేవంత్ పర్యటన షెడ్యూల్ ఇలావుంటి. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న



ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటించనున్నారు.తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మొదటి విడత వచ్చే నెల డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17న ఉంటుంది. అయితే, ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారని తెలుస్తోంది. తాజాగా, సీఎం రేవంత్ జిల్లాల పర్యటన ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.

## అధికారాలను హరించేదిగా కేంద్ర విత్తన బిల్లు

హైదరాబాద్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన ముసాయిదా బిల్లుపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు.. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో సెంట్రల్ డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు-2025 రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. విత్తన ముసాయిదా బిల్లుపై సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలను నియంత్రించాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకపోతే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విత్తన ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు రాష్ట్ర ప్రభుత్వం తరపున పంపాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు.

# సుపరిపాలన స్వపరిపాలన కోసమే స్థానిక సంస్థలో కూటమి ఏర్పాటు

- అభివృద్ధి పేరుతో అధికారులు చేసిన అవినీతిని బయటపెడతాం
- కూటమికి అవకాశం ఇస్తే నిజమైన అభివృద్ధికి నిర్వచనం చూపిస్తా
- సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ
- ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న అభ్యర్థులను నిలబెడుతున్నాం
- గద్వాన దండకారణ్య పార్టీ కన్వీనర్ శరత్ బాబు
- నిజాయితీ పాలనకు స్వాగతం పలకండి
- ఎం బి నర్సారెడ్డి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు




భద్రాచలం టౌన్, నవంబర్ 28(ప్రజాజ్యోతి): భద్రాచలం గ్రామపంచాయతీకి పాలకవర్గం లేక అధికారుల హయాములో అవినీతి రాజమేలుతుందని సుపరిపాలన స్వపరిపాలన అందించేందుకే సిపిఐ ఎం బిఆర్ఎస్ గద్వాన దండ కారుణ్య పార్టీ కూటమిగా ఏర్పడి స్థానిక సంస్థల బరిలో దిగుతున్నామని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని చంద్రరావు భవనంలో సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి బిఆర్ఎస్ కన్వీనర్ ఆకోజి సునీల్ కుమార్ ల అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 నుండి నేటి వరకు గ్రామపంచాయతీలో పాలకవర్గం లేకపోవడం వల్ల అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పేదలు నివాసం ఉ ఒడే కాలనీలను గాలికి వదిలేసి సంపన్నుల ప్రాంతాల్లోనే అభివృద్ధి చేశారని ఆ అభివృద్ధిలో కూడా అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. పట్టణంలో అనేక కాలనీలలో సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లమీదకి చేరి దోమలు సైరవిహారం చేస్తున్నాయని ప్రజలు రోగాల బారిన పడుతున్న అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిజాయితీ నిస్వార్థ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత భద్రాచలం ప్రజలపై ఉందని ఏజే రమేష్ స్పష్టం చేశారు. ఆదర్శవంతమైన పాలన అందించేందుకు కూటమి సమర్థవంతమైన అభ్యర్థులను నిలబెడుతుందని ఈనెల 11వ తారీఖున జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామ స్వరాజానికి నాంది పలకాలని ఏజ రమేష్ పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణ అభివృద్ధి కేవలం బి ఆర్ ఎస్ పార్టీ హయంలో జరిగిందేనని రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో భద్రాచలానికి ఒరిగింది ఏమీ లేదని బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ విమర్శించారు. పట్టణ వ్యాప్తంగా ప్రతి ఇంటికి మంచినీటి పంపులను అందించిన ఘనత బి.ఆర్ పార్టీకే దక్కుతుందని రామకృష్ణ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇసుక లారీల బీభత్సంతో పట్టణంలోని ప్రధాన రహదారి ధ్వంసం అయిపోయిందని ఆయన ఆరోపించారు. అవినీతి కాంగ్రెస్కి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బుద్ధి చెప్పి సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి పార్టీల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. భద్రాచలం పట్టణ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నదని సిపిఐ ఎం సహకారంతో సర్పంచ్ ఎన్నికలలో గెలిచి నిస్వార్థ నిజాయితీ పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు. భద్రాచలం పట్టణ సమస్యలపై పూర్తి అవగాహన ఉండి నిజాయితీగా అభివృద్ధి చేసే అభ్యర్థులను కూటమి తరపున నిలబెడుతున్నామని గద్వా న దండకారణ్యపార్టీ కన్వీనర్ గుండి శరత్ బాబు స్పష్టం చేశారు. సిపిఎం బిఆర్ఎస్ జిడిపి పార్టీల కూటమి అభ్యర్థులను గెలిపించి అవినీతి కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలని కోరారు. మూడు పార్టీలతో పాటు కలిసి వచ్చే సామాజిక ఆదివాసి సంఘాలను కలుపుకొని ఈ ఎన్నికల బరిలో దిగుతున్నామని కూటమి సర్పంచ్ అభ్యర్థి అయిన రామకృష్ణాని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి గ్రామ స్వరాజానికి నాంది పలకాలని గుండు శరత్ బాబు పిలుపునిచ్చారు. సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి కూటమి నిస్వార్థ నిజాయితీపరులను స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థిగా నిలబెడుతుందని ఏమాత్రం అవినీతి చరిత్ర లేని నిస్వార్థ అభ్యర్థులను గెలిపించి నిజాయితీ పాలనకు భద్రాచలం పట్టణ ప్రజలు స్వాగతం పలకాలని ఎం బి నర్సారెడ్డి పట్టణ ప్రజలను కోరారు. పాలకులు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని పంచాయతీలకు ఉ ండాల్సిన హక్కులను సైతం ఎమ్మెల్యేలు ఎంపీలు కాజేస్తున్నారని నర్సారెడ్డి ఆరోపించారు. అభివృద్ధి అంటే కేవలం సంపన్నులు ఉన్నచోటే కాదని పేదలు దళితులు బడుగు బలహీన వర్గాల నివాస ప్రాంతాలలో కూడా అభివృద్ధి చేస్తేనే సమగ్ర అభివృద్ధి అవుతుందని భద్రాచల పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉ ందని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్ రామకృష్ణ జిడిపి పార్టీ నాయకులు గుండి ప్రదీప్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి టిఆర్ఎస్ మహిళా నాయకులు పూజల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దీక్ష చేసినప్పుడు మీరంతా ఏమయ్యారు

మొదటిపేజీ తరువాయి..

చరిత్ర అని ఆయన అభివర్ణించారు. ఈ దీక్షపై పలువురు సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొత్త బిచ్చగాళ్లు పొద్దు ఎరగరు అన్నట్లుగా కొంత మంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ప్రత్యేక రాష్ట్రం రాకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది?.. తెలంగాణ ప్రభుత్వం ఎక్కడి దంటూ ఈ




సందర్భంగా ఆ పార్టీ నేతలను తలసాని శ్రీనివాసయాదవ్ సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బతుకమ్మ పేరుతో ఆనాడు తమ ప్రభుత్వం చీరలు పంచితే.. ప్రస్తుతం ఇందిరమ్మ చీరలంటూ పేరు మార్చారని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ చీరలు పంపిణీకి కేసీఆర్ తన పేరు పెట్టుకోలేదని గుర్తు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ దీక్షా దివాస్‌ను ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి తలసాని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్ర తెలియని వాళ్ళు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్ళు.. తెలంగాణ ఏర్పాటు చేసే సమయంలో ఎక్కడున్నారంటూ? ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించకుంటే.. ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్ళకి పదవి ఎక్కడిదని కాంగ్రెస్ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చారని నిండు అసెంబ్లీలోనే కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వాళ్ళ లాగా మూర్ఖుల్లా తాము మాట్లాడమని తలసాని శ్రీనివాసయాదవ్ స్పష్టం చేశారు.

## కేసీఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

మొదటిపేజీ తరువాయి..

రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

# కామారెడ్డిలో కవిత రైల్వే రోకో

మొదటిపేజీ తరువాయి..

రిజర్వేషన్లు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. అనంతరం వారు ట్రాక్‌పై కూర్చొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు అప్రమత్తమైన కామారెడ్డి పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్



ఫోర్స్ సిబ్బందితో కలిసి జాగృతి నేతలను అక్కడ నుంచి తప్పించే ప్రయత్నం చేస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో కవితను అరెస్ట్ చేశారు. ఈ పెనుగులాటలో కవిత చేతికి స్వల్ప గాయమైంది.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం దారుణమన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు అడ్డుకుంటూ కుట్రలు చేస్తున్నాయని కవిత ఆరోపించారు. ఇకపోతే కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఒరిగిందేమీ లేదని విమర్శలు చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూడికతీతను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాంసాగర్ టూరిజం, కౌలాస్ కోట ఓ స్పాట్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. మొంథా తుఫానుతో జిల్లాలో పత్తి రైతులు నష్టపోయారని చెప్పుకొచ్చారు. జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జిన్నింగ్ మిల్ కోసం జాగృతి పోరాటం చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పేరుతో డబ్బులు తీసుకోవద్దని సూచించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల్లో యువత ముందుకు వచ్చి ఆయా సమస్యలపై పార్టీలను ప్రశ్నించాలని సూచించారు. రోడ్ల కోసం ఆందోళన చేస్తుంటే జుక్కల్ ఎమ్మెల్యే యువకుల మీద కేసులు పెట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. యువతపై నమోదైన కేసులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

317 జీవోతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కార్ వెంటనే ఉ ద్యోగులను తిరిగి స్వస్థలాలకు పంపించాలని సూచించారు. గొర్రెల కోసం డీడీలు కట్టి చాలా మంది అప్పుల పాలయ్యారని పేర్కొన్నారు. అర్హులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. ఆటోవాళ్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఈగిల్ భారీ ఆపరేషన్

మొదటిపేజీ తరువాయి..

ఈగల్ టీమ్, ఎన్‌సీబీ, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. న్యూఢిల్లీలోని 20 ప్రాంతాల్లో.. గడువు తీరిన 50 మందికిపైగా నైజీరియన్లు ఉంటున్నట్లు గుర్తించింది. వారిని ఈ టీమ్ అదుపులోకి తీసుకుంది. నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నం తదితర నగరాల్లో ఈ డ్రగ్స్‌తో సంబంధాలు ఉన్న కీలక నిందితులను అరెస్ట్ చేసింది. నాలుగు ప్రాంతాల్లో 5,340 ఎక్స్ సిటీ మాత్రలు, 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథాంఫెటమైన్‌ను సీజ్ చేసింది. ఢిల్లీలోని 59 మ్యూల్ ఖాతాలతోపాటు 16 డ్రగ్స్ కేంద్రాలను గుర్తించింది. ఇక నైజీరియాకు చెందిన 107 బ్యాంకు ఖాతాలు ఈగల్ టీమ్ స్తంభింప జేసింది.

మల్నాడు రెస్టారెంట్, మహీంద్రా యూనివర్సిటీ కేసులో నైజీరియన్ నిక్‌ను అరెస్ట్ చేసింది. దేశవ్యాప్తంగా ఈ ముఠాతో దాదాపు 2 వేలకు పైగా డ్రగ్స్ వినియోగదారులు,పెడ్లర్లు ఉన్నట్లు ఈగల్ టీం గుర్తించింది. ఢిల్లీ నుంచి డ్రగ్స్ పార్శిళ్లు.. బూట్లు, దుస్తులు, కాస్మోటిక్ వస్తువులు, చెప్పులు మధ్యలో డ్రగ్స్ పెట్టి కొరియర్ ద్వారా సప్లై చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. శ్రీ మారుతి కొరియర్స్, డీటీడీసీ, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్ రాకెట్, ఇండియా పోస్ట్, ఢిల్లీ వేరీ, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ తదితర కొరియర్స్ నెట్‌వర్క్‌ను ఈ నైజీరియన్ ముఠా ఉపయోగించినట్లు ఈ కేసు విచారణలో బహిర్గతమైంది. రికొద్ది రోజుల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్ కంట్రోల్‌కు ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ డ్రగ్స్ ఆపరేషన్‌ను ఛేదించింది. ఢిల్లీలో అరెస్ట్ చేసిన 50 మందిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఈ టీమ్ ఇప్పటికే చర్యలు చేపట్టింది. వీరిని హైదరాబాద్‌కు తరలించిన తర్వాత కోర్టులో హాజరుపరచనుంది. అనంతరం వీరిని మరింత లోతుగా విచారణ జరపనుందని తెలుస్తోంది. ఈ విచారణలో మరిన్నీ కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని ఈగల్ టీమ్ భావిస్తోంది. ఈ విచారణలో వీరు చెప్పే కీలక ఆధారాలతో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని సమాచారం.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967